తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం
సూర్యపేట
యాద్రాద్రి భువనగిరి
గురువారం
29 అక్టోబర్ 2026
పేజీలు : 8
Follow :



## అర్నబ్ తుఫానుపై మంత్రి తుమ్మల టెలికాన్ఫరెన్స్



ఖమ్మం కార్పొరేషన్, అక్టోబర్ 28 (జనంసాక్షి)

ఉమ్మడి ఖమ్మం జిల్లా కలెక్టర్లతో చరవాణి ద్వారా పరిస్థితిని అడిగి తెలుసుకున్న మంత్రి తుమ్మల

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈరోజు సాయంత్రం ఆర్నబ్ తుఫానుపై ఉమ్మడి ఖమ్మం జిల్లా కలెక్టర్లతో చరవాణి ద్వారా పరిస్థితిని సమీక్షించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆంధ్ర ప్రాంత సరిహద్దు ఎక్కువగా ఉండటంతో జిల్లాలో ఈ తుఫాను పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వర్షపాత వివరాలతో పాటు ఇతర అంశాలపై మంత్రి తుమ్మల కలెక్టర్లతో మాట్లాడినారు. తీరం దాటేనా.. ఈ తుఫాన్ ప్రభావం ఈరోజు రాత్రి మరింతగా ఎక్కువగా ఉంటుంది. అని వాతావరణ శాఖ హెచ్చరిక నేపథ్యంలో మంత్రి తుమ్మల కలెక్టర్లకు కీలక ఆదేశాలు, సూచనలు చేశారు.



అర్నాబ్ తుపాను నేపథ్యంలో అప్రమత్తం..

## ప్రమాదకర ప్రాంతాల్లో తనిఖీలు

○ 24 గంటల పాటు అందుబాటులో ఉండాలి..

○ అధికారులకు సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట ఆదేశాలు..

భద్రాచలం అక్టోబర్ 28 (జనంసాక్షి)



అర్నాబ్ తుపాను ప్రభావంతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజల భద్రతకు ప్రాధాన్యమిస్తూ సహాయక చర్యలను ముమ్మరం చేసినట్లు భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట తెలిపారు. వరద ముప్పు పొంచి ఉన్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి, విపత్తులను సమర్థంగా ఎదుర్కొనేందుకు అధికారులు, విపత్తు నిర్వహణ బృందాలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో స్పందించేందుకు 24 గంటల పాటు అందుబాటులో ఉండాలని సూచించారు. బుధవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో భద్రాచలం డీఎస్పీ, జాతీయ విపత్తు స్పందన దళం బృందంతో సమన్వయ సమావేశం నిర్వహించారు. భారీ వర్షాలు, వరదలు, ఇతర విపత్తుల సమయంలో చేపట్టాల్సిన ముందస్తు చర్యలు, సహాయక కార్యక్రమాలపై చర్చించారు. అనంతరం సబ్ కలెక్టర్ ఆధ్వర్యంలో పోలీసు, జాతీయ విపత్తు స్పందన దళం, జిల్లా విపత్తు స్పందన దళం, అగ్నిమాపక శాఖ అధికారులు భద్రాచలంలోని ప్రమాదకర ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వర్షాలు, వరదల సమయంలో ప్రజలకు ఎలాంటి ముప్పు వాటిల్లకుండా అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని సబ్ కలెక్టర్ ఆదేశించారు. భద్రాచలం ఉపవిభాగ పరిధిలోని అన్ని ప్రాంతాల్లోనూ ఇదే తరహా తనిఖీలు నిర్వహించి, ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి తగిన ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు, విపత్తు స్పందన దళాలు, రెవెన్యూ శాఖ అధికారులు పాల్గొన్నారు.



బూర్గంపహాడ్ తహసీల్దార్ కార్యాలయంలో

## సబ్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

○ కరకట్ట సర్వే, భూ పునఃసర్వే వివరాలపై ఆరా..

○ రికార్డు గదిని పరిశీలించిన మృనాల్ శ్రేష్ఠ..

బూర్గంపహాడ్ అక్టోబర్ 28 (జనంసాక్షి)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ తహసీల్దార్ కార్యాలయాన్ని భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కరకట్ట సర్వే పురోగతి, భూములకు సంబంధించిన పునఃసర్వే వివరాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్థానిక తహసీల్దార్ కె.ఆర్.కె.వి. ప్రసాద్‌తో సర్వేకు సంబంధించిన అంశాలపై చర్చించి వివరాలు సేకరించారు. అనంతరం కార్యాలయంలోని రికార్డు గదిని పరిశీలించి, భూ సంబంధిత రికార్డుల నిర్వహణ ను తనిఖీ చేశారు. కార్యాలయానికి వచ్చే ప్రజలకు అవసరమైన సేవలు సక్రమంగా అందేలా రికార్డులను క్రమబద్ధంగా నిర్వహించాలని సూచించారు.కార్యాలయ పరిసరాల పరిశుభ్రత, ఆహ్లాదకరమైన వాతావరణంపై కూడా సబ్ కలెక్టర్ దృష్టి సారించారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఉన్న ఖాళీ స్థలంలో మొక్కలు నాటి పచ్చదనంతో సుందరంగా తీర్చిదిద్దా లని సిబ్బందికి సూచించారు. విధుల నిర్వహణతో పాటు కార్యాలయ పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు.



## మానవ హక్కుల కేసుల పరిష్కారంలో నల్గొండ జిల్లా యంత్రాంగం భేష్

వార్తా లోపలి పేజీలో

## గంజాయి సేవిస్తున్న ఇద్దరిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

మేజిస్ట్రేట్ ఆదేశాలతో డీ-అడిక్షన్ సెంటర్‌కు తరలింపు

మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి

ఎస్సై విజయసింహారెడ్డి

వార్తా లోపలి పేజీలో



## నేరాల నియంత్రణకు ముందస్తు చర్యలు చేపట్టాలి

- ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించొద్దు : జిల్లా ఎస్పీ..
- మునుగోడు పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్..

మునుగోడు అక్టోబర్ 28 (జనంసాక్షి)

నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ గారు మునుగోడు పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీలో భాగంగా సందర్శించి

వార్తా లోపలి పేజీలో

ప్రభుత్వ ముందస్తు హెచ్చరికల లోపం..

## రైతులకు తీరని ద్రోహం..!

చండూరు, మండలం అక్టోబర్ 28 (జనంసాక్షి)

తెలంగాణలో అన్నదాత పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఆకాశం వైపు చూసి చూసి కళ్లు కాయలు కాసిన రైతుకు చివరకు కన్నీళ్లే మిగిలాయి. రాష్ట్రవ్యాప్తంగా వర్షాభావ పరిస్థితులతో

వార్తా లోపలి పేజీలో

○ నెర్రెలు బారిన నేల.. నిలువునా మునిగిన రైతు..!

○ 365 కరవు మండలాలు ప్రకటిస్తే సరిపోతుందా..?

○ రైతుల పెట్టుబడులన్నీ బూడిదలో పోసిన పన్నీరు..!

○ పంట రుణాల రీషెడ్యూల్ కంటితుడుపే.. సంపూర్ణ రుణమాఫీ చేయాలి

○ యుద్ధప్రాతిపదికన ఎకరాకు కనీసం రూ.15,000 నుండి రూ.20,000. పంట నష్టపరిహారం చెల్లించాలి..



# ప్రభుత్వ ముందస్తు హెచ్చరికల లోపం.. రైతులకు తీరని ద్రోహం..!

అల్లాడుతున్న 365 మండలాలను కరవు ప్రాంతాలుగా ప్రభుత్వం ప్రకటించింది. అయితే కేవలం కాగితాలపై కరవు మండలాలు అని రాసి చేతులు దులుపుకుంటే ఆకలి కేకలు ఆగుతాయా? అని రైతు లోకం ప్రశ్నిస్తోంది. క్షేత్రస్థాయిలో పంటలు ఎండిపోయి, పెట్టిన పెట్టుబడులు రాక రైతాంగం అప్పుల ఊబిలో కూరుకుపోతోంది.కరవు మండలాల్లో రైతుల పంట రుణాలను రీషెడ్యూల్ చేయాలని, బ్యాంకుల నుంచి బలవంతపు రికవరీలను వెంటనే నిలిపివేయాలని ప్రభుత్వం కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది. అయితే ఈ చర్యల వల్ల రైతుపై భారం మరింత పెరుగుతుందే తప్ప శాశ్వత ఉపశమనం లభించదని రైతు సంఘాలు మండిపడుతున్నాయి.రీషెడ్యూల్ అంటే అప్పును వాయిదా వేయడమే తప్ప రద్దు చేయడం కాదు.పంట చేతికి రాని స్థితిలో వచ్చే సీజన్ నాటికి రైతు కొత్త రుణం ఎలా పొందుతాడు?వడ్డీల మీద వడ్డీలు పెరిగి ఆత్మహత్యల దిశగా అన్నదాత అడుగులు వేయకముందే ప్రభుత్వం సంపూర్ణ పంట రుణమాఫీని అమలు చేయాలని ఆర్థిక నిపుణులు, మేధావులు డిమాండ్ చేస్తున్నారు.

**ప్రభుత్వ ముందస్తు హెచ్చరికల లోపం.. పత్తి రైతుకు తీరని ద్రోహం!**

ఈ ఖరీఫ్ సీజన్‌లో రైతులు వేలాది రూపాయల అప్పులు తెచ్చి విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేశారు. ముఖ్యంగా పత్తి, సోయాబీన్, మొక్కజొన్న సాగు చేసిన రైతులు విత్తనాలు వేసి మొలకలు వచ్చిన తర్వాత ప్రభుత్వం "వర్షాలు లేవు.. కరవు ఛాయలున్నాయి" అంటూ అలర్ట్‌లు జారీ చేసింది.

"సీజన్ ప్రారంభంలోనే వాతావరణ అంచనాలు ఎందుకు రైతులకు చేరవేయలేదు?" అని రైతులు సూటిగా ప్రశ్నిస్తున్నారు.ముందుగానే హెచ్చరిస్తే ప్రత్యామ్నాయ, తక్కువ నీటితో పండే ఆరుతడి పంటల వైపు మళ్లేవాళ్లమని రైతాంగం ఆవేదన వ్యక్తం చేస్తోంది. ప్రభుత్వ నిఘా, ప్రణాళికా లోపం వల్లే రైతులు వేల కోట్ల రూపాయల పెట్టుబడులను నిలువునా నష్టపోవాల్సి వచ్చింది. దీనికి పూర్తి బాధ్యత ప్రభుత్వానిదేనని స్పష్టం చేస్తున్నారు.




**తక్షణ ఇన్‌పుట్ సబ్సిడీ, ఎన్డీఆర్ఎఫ్ నిధులు నేరుగా ఖాతాల్లోకి..!**

పంట నష్టపోయిన ప్రతీ ఎకరాకు యుద్ధప్రాతిపదికన సమగ్ర సర్వే నిర్వహించాలి. కేంద్రం ఇచ్చే ఎన్డీఆర్ఎఫ్ నిధుల కోసం ఎదురుచూస్తూ కాలయాపన చేయకుండా, రాష్ట్ర ప్రభుత్వ ఖజానా నుంచే తక్షణ నష్టపరిహారం జమ చేయాలని రైతు సంఘాలు కోరుతున్నాయి. కేంద్రం నుంచి నిధులు మంజూరైన నెల రోజుల్లోపే మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా రైతుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేయాలని ఆదేశించినా, అది క్షేత్రస్థాయిలో అమలయ్యే వరకు రైతుకు భరోసా దక్కదు.

**రైతే రాజు" నినాదాలకే పరిమితం కావొద్దు..**

రైతు రాజ్యం', 'రైతే రాజు' అనే అందమైన నినాదాలు ప్రచార ఆర్భాటాలకే పరిమితమైతే ఊరుకునేది లేదని రైతు సంఘాలు, ప్రతిపక్ష నేతలు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని యుద్ధప్రాతిపదికన పంట నష్టపరిహారం ఎకరాకు కనీసం రూ.15,000 నుండి రూ.20,000 చెల్లించాలి.కరవు ప్రభావిత ప్రాంతాల్లో ఉన్న రైతుల పంట రుణాలను సంపూర్ణంగా మాఫీ చేయాలి. కౌలు రైతులను కూడా పరిగణనలోకి తీసుకొని పరిహారం అందించాలి.ఆత్మహత్యలకు తావు లేకుండా గ్రామాల్లో ప్రత్యేక కౌన్సిలింగ్, సహాయ కేంద్రాలు ఏర్పాటు చేయాలి.లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్ల ముట్టడి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీవ్రస్థాయి ప్రజా ఉద్యమాలు, తిరుగుబాటు తప్పవని అన్నదాతలు హెచ్చరిస్తున్నారు.



## సీతారామ కాలువ వద్ద ఎక్సైజ్ తనిఖీలు..

### 4.1 కిలోల గంజాయి స్వాధీనం, ముగ్గురు అరెస్ట్.

**అశ్వాపురం అక్టోబర్ 28 (జనంసాక్షి)**

మణుగూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని అశ్వాపురం మండలం సీతారాంపురం గ్రామ సమీపంలో ఎక్సైజ్ పోలీసులు గంజాయిని స్వాధీనం చేసుకుని ముగ్గురిని అరెస్ట్ చేశారు. సీతారామ కాలువ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా ద్విచక్ర వాహనంపై గంజాయి తరలిస్తున్న ముగ్గురు పోలీసులకు పట్టుబడ్డారు.వారి వద్ద నుంచి 4.1 కిలోల ఎండు గంజాయితో పాటు ఒక హీరో స్ప్లెండర్ ద్విచక్ర వాహనం, మూడు మొబైల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ వివరాలను మణుగూరు ఎక్సైజ్ సీఐ కె. నాగేశ్వరరావు వెల్లడించారు.

## మూసి నీటిని క్రమబద్ధీకరించాలి

**సూర్యాపేట (జనంసాక్షి):**



మూసి నీటిని క్రమబద్ధీకరించి రైతాంగానికి రెండో పంటకు నీరు అందించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మల్లు నాగార్జున రెడ్డి కోరారు.బుధవారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో మూసి ప్రాజెక్టు ఎస్ఈ నాగభూషణ రావుకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూసి ప్రాజెక్టు ద్వారా నీరు ఎక్కువ మొత్తంలో విడుదల చేయటం వల్ల రెండవ పంటకు సాగునీరు అందే పరిస్థితి ఉండదని అన్నారు.దీని మూలంగా రెండవ పంటకు సాగునీటికి ప్రమాదం ఉందని, ప్రభుత్వం తక్షణమే మూసి నీటిని క్రమబద్ధీకరించి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు, రైతు సంఘం జిల్లా నాయకులు వీరబోయిన రవి, వేల్పుల వెంకన్న, వెలుగు మధు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి తుళ్లూరి బ్రహ్మయ్య జన్మదిన శుభాకాంక్షలు

**అశ్వాపురం అక్టోబర్ 28 (జనంసాక్షి):**

తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదినం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు తుళ్లూరి బ్రహ్మయ్య ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రిని పుష్పగుచ్ఛం తో అభినందించి, శాలువాతో సత్కరించారు.ప్రజా సేవకు అంకితమై, రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవిస్తూ ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని తుళ్లూరి బ్రహ్మయ్య ఆకాంక్షించారు.



## 74 ఏళ్ల వయస్సులోనూ అంతర్జాతీయ పతకాలు

### శంకర్‌రావుపై మంత్రి ప్రశంసలు..

**భద్రాచలం అక్టోబర్ 28 (జనంసాక్షి)**



అమెరికాలో నిర్వహించిన అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో రజత, కాంస్య పతకాలు సాధించి 74 ఏళ్ల వయస్సు లోనూ సత్తా చాటిన అంతర్జాతీయ క్రీడాకారుడు డి.వి. శంకర్‌రావు తెలంగాణతో పాటు దేశానికి గర్వకారణంగా నిలిచారని రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకాటి శ్రీహరి ప్రశంసించారు. ఆయన సాధించిన విజయాలు యువ క్రీడాకారులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ మేరకు శంకర్‌రావు తన కోచ్, జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జి.వి. రామిరెడ్డితో కలిసి బుధవారం మంత్రి వాకాటి శ్రీహరిని ఆయన అధికారిక నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అమెరికాలో జరిగిన పోటీల్లో సాధించిన పతకాల వివరాలను మంత్రికి వివరించారు. గతంలో అంతర్జాతీయ పోటీలకు వెళ్లేందుకు ప్రయాణ ఖర్చుల ఆర్థిక సాయం కోరుతూ సమర్పించిన దరఖాస్తును గుర్తుచేస్తూ, పోటీలకు సంబంధించిన ఖర్చుల వివరాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి సంబంధిత అంశాన్ని పరిశీలించి, త్వరలో పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. పట్టుదల, క్రమశిక్షణ, కఠోర శ్రమతో ఈ వయస్సులోనూ అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించడం అభినందనీయమని పలువురు కొనియాడారు. శంకర్‌రావు విజయాల్లో కోచ్ జి.వి. రామిరెడ్డి మార్గదర్శకత్వం కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు బోగాల శ్రీనివాస్‌రెడ్డి, కోచ్ జి.వి. రామిరెడ్డి, రసమల్ల రాము, పూనెం ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## పశుగ్రాస సాగుతో రైతులకు అదనపు ఆదాయం

- వి.బి.జి. రామ్‌జీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- నీటి సంరక్షణ, గ్రామీణ అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలి




**భద్రాచలం అక్టోబర్ 28 (జనంసాక్షి)**

వి.బి.జి. రామ్‌జీ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను పెంపొందించడంతో పాటు, రైతులు పశువుల కోసం పచ్చి గడ్డి సాగు చేసి అదనపు ఆదాయం పొందేలా చర్యలు చేపట్టాలని ఐటీడీఏ పీవో బి. రాహుల్ తెలిపారు. బుధవారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, సెర్ప్ సీఈవో డి. దివ్య దేవరాజన్, ప్రత్యేక కార్యదర్శి దాన కిషోర్ నిర్వహించిన వీడియో సమావేశంలో పథకం అమలు, ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితులతో పంటలు దెబ్బతింటున్న నేపథ్యంలో రైతులు, కూలీలకు గ్రామాల్లోనే ఉపాధి కల్పించే పనులను గుర్తించాలని సూచించారు. ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లకుండా స్థానికంగానే ఉపాధి అవకాశాలను పెంచాలని, పథకం కింద చేపట్టే పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. పాఠశాలలు, గ్రామపంచాయతీ భవనాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, గ్రామ సంఘాల భవనాలు, గోదాములు, సామాజిక భవనాల నిర్మాణాలకు ప్రాధాన్యమివ్వాలని తెలిపారు. గ్రామసభలు నిర్వహించి అవసరమైన పనులను గుర్తించి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఉపాధి పనులకు సంబంధించిన నిధులు పది రోజుల్లోనే ఖాతాల్లో జమయ్యేలా ఏర్పాట్లు ఉన్నందున పనులను వేగవంతం చేయాలని పేర్కొన్నారు. గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ఈ పథకాన్ని సమర్థంగా వినియోగించుకోవాలని, ఆదర్శ గ్రామంగా ఎంపికైన గ్రామానికి కేంద్ర ప్రభుత్వం నుంచి కోటి రూపాయల నిధులు అందనున్నాయని తెలిపారు. వేసవిలో ప్రజలకు, పశువులకు నీటి కొరత ఏర్పడకుండా నీటి కుంటలు, చెక్‌డ్యాంల నిర్మాణం, ఇతర నీటి సంరక్షణ పనులు చేపట్టాలని సూచించారు. రైతులు లేదా గ్రామ సంఘాల ఆధ్వర్యంలో పశుగ్రాస సాగు చేపడితే ఎకరానికి రూ.14 వేల చొప్పున ఆర్థిక సహాయం పొందే అవకాశం ఉందని మంత్రి వివరించారు. ఈ అవకాశాన్ని వినియోగించుకొని పచ్చిగడ్డి సాగు చేపట్టడంతో పాటు, మిగులు పశుగ్రాసాన్ని విక్రయించి అదనపు ఆదాయం పొందవచ్చని తెలిపారు. జిల్లాలో చెరువులు, కాలువల్లో పూడిక తొలగింపు పనులు చేపడుతున్నట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన వెల్లడించారు.

ఇప్పటికే ప్రారంభించిన గ్రామ సంఘాల భవనాలు, అదనపు గదులు, అంగన్ వాడీ కేంద్రాలు, గ్రామపంచాయతీ భవనాలను గడువులోగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పథకం కింద పనిదినాలను పెంచేందుకు కూలీల సంఖ్యకు అనుగుణంగా మేట్లను ఏర్పాటు చేస్తున్నామని, నీటి తొట్లు, పచ్చిగడ్డి సాగు, వ్యక్తిగత, సామూహిక ఇంకుడు గుంతల నిర్మాణాన్ని ప్రోత్సహిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకు ముందస్తు చర్యలు చేపట్టాలి..

స్టేషన్ పనితీరు, సిబ్బంది విధుల నిర్వహణ, కేసుల దర్యాప్తు పురోగతిని సమీక్షించారు. పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న ఎస్పీ గారికి సిబ్బంది గౌరవ వందనం సమర్పించారు. అనంతరం స్టేషన్ పరిసరాలు, రిసెప్షన్ కౌంటర్, రికార్డుల నిర్వహణ, సిబ్బంది విధుల వివరాలు, సీసీ కెమెరాల పనితీరును పరిశీలించి పోలీస్ స్టేషన్ నిర్వహణపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుడికి న్యాయం జరుగుతుందనే నమ్మకం కల్పించేలా సిబ్బంది పనిచేయాలని సూచించారు. బాధితుల సమస్యలను ఓపికగా విని, ఫిర్యాదులపై చట్టప్రకారం తక్షణ చర్యలు తీసుకోవాలని, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ పోలీస్ శాఖ ప్రతిష్టను పెంపొందించాలని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో ప్రతి పోలీస్ అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు.మునుగోడు పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసులు, దర్యాప్తులో ఉన్న కేసులు, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను సమీక్షించారు. కేసుల దర్యాప్తులో జాప్యం జరగకుండా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతి కేసులో శాస్త్రీయ పద్ధతులను అనుసరిస్తూ అవసరమైన సాక్ష్యాధారాలను సేకరించాలని సూచించారు. నేరస్థులకు శిక్ష పడేలా పకడ్బందీగా దర్యాప్తు పూర్తి చేసి, నిర్ణీత గడువులో చార్జిషీట్లు దాఖలు చేయాలని ఆదేశించారు. పెండింగ్ కేసుల పరిష్కారానికి కార్యాచరణ రూపొందించి నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై నిరంతర నిఘా ఉంచాలని, పాత నేరస్తులు, రౌడీషీటర్లు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారి కదలికలను పర్యవేక్షించాలని ఎస్పీ సూచించారు. గ్రామాల్లో బీట్ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తూ ప్రజలతో నిరంతరం సంబంధాలు కొనసాగించాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపించినప్పుడు స్థానిక ప్రజలు పోలీసులకు సమాచారం అందించేలా అవగాహన కల్పించాలని తెలిపారు. రాత్రి వేళల్లో పెట్రోలింగ్‌ను పటిష్టం చేసి దొంగతనాలు, ఇతర నేరాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.గంజాయి, ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగం వంటి కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, యువత మాదకద్రవ్యాలకు బానిస కాకుండా గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల ప్రజలను అప్రమత్తం చేస్తూ, ఆన్‌లైన్ మోసాలు, నకిలీ లింకులు, అనుమానాస్పద ఫోన్ కాల్స్ ద్వారా జరిగే మోసాలపై విస్తృతంగా ప్రచారం చేపట్టాలని తెలిపారు.మహిళలు, బాలికల భద్రత విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మహిళలపై నేరాలకు సంబంధించిన ఫిర్యాదులపై వెంటనే స్పందించి బాధితులకు అండగా నిలవాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, హెల్మెట్ ధరించడం, మద్యం సేవించి వాహనాలు నడపకపోవడం, అతివేగాన్ని నియంత్రించడం వంటి అంశాలపై ప్రజలకు వివరించాలని తెలిపారు.పోలీస్ స్టేషన్‌లోని క్రైమ్ రికార్డులు, కేసు డైరీలు, జనరల్ డైరీ, ఎఫ్ఐఆర్ రిజిస్టర్లు, కోర్టు కేసుల వివరాలు, ఇతర ముఖ్యమైన రికార్డులను పరిశీలించి వాటిని ఎప్పటికప్పుడు నవీకరించాలని సూచించారు. విధుల నిర్వహణలో క్రమశిక్షణ, సమయపాలన పాటిస్తూ ప్రతి అధికారి తనకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని తెలిపారు.నేరాల నివారణ, శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యంగా మునుగోడు పోలీస్ స్టేషన్ పరిధిలోని అధికారులు, సిబ్బంది సమర్థవంతంగా విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ గారు ఆదేశించారు.

ఈ వార్షిక తనిఖీలో జిల్లా ఎస్పీ గారి వెంట నల్లగొండ చండూర్ సీఐ రాము, డీసీఆర్‌బీ సీఐ శ్రీను నాయక్, మునుగోడు ఎస్ఐ శోభన్ బాబు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## అభయాంజనేయ స్వామి ఆలయ చైర్మన్‌గా డాక్టర్ సుదర్శన్‌రావు

**○ ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన పాలక మండలి చైర్మన్**

**భద్రాచలం అక్టోబర్ 28 (జనంసాక్షి)**

భద్రాచలం బ్రిడ్జి రోడ్డులోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం నూతన పాలక మండలి చైర్మన్‌గా డాక్టర్ జి.వి.వి. సుదర్శన్‌రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఆధ్వర్యంలో నూతన పాలక మండలి సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. ముందుగా పాలక మండలి సభ్యులుగా డాక్టర్ జి.వి.వి. సుదర్శన్‌రావు, మంత్రి ప్రగడ గణపతిరావు, నల్లారపు అనురాధ, పీసపాటి శ్రీరామచంద్రమూర్తి, యల్లందుల వెంకటేశ్వరరావు, మాన్‌సింగ్ ప్రమాణ స్వీకారం చేశారు. ఆలయ ప్రధానార్చకులు శేషబట్టర్ రవికిరణాచార్యులు సహనియామక సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం నిర్వహించిన చైర్మన్ ఎన్నికలో డాక్టర్ సుదర్శన్‌రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన పాలక మండలి సభ్యులు ఆలయ అభివృద్ధికి, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు, ధార్మిక కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

## అంబటి ఇంట్లో మంత్రి పొంగులేటి పుట్టినరోజు వేడుకలు

**కేక్ కట్ చేసి తినిపించిన అంబటి సుబ్బారావు**

ఖమ్మం రూరల్, అక్టోబర్ 28:(జనం సాక్షి )

రాష్ట్ర రెవిన్యూ సమాచార గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పుట్టినరోజు వేడుకలు వాడవాడలా అంబరాన్ని అంటాయి బుధవారం ఈదుల పురం మున్సిపాలిటీ 17 డివిజన్లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు అంబటి సుబ్బారావు స్వగృహంలో మంత్రి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు ఈ సందర్భంగా అంబటి సుబ్బారావు మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇలాంటి ఘనమైన పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు అంతేకాకుండా భవిష్యత్ కాలంలో మంచి పదవులు అధిరోహించాలని కోరారు మంత్రి పొంగులేటి పదవి చేపట్టిన తర్వాత పాలేరు నియోజకవర్గంతో పాటు ఏదులాపురం మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాజేష్ సప్పిడి ప్రభాకర్ అంబటి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



## కార్మికుల పోరాటంతో సాధించిన లాభాల వాటా

**టేకులపల్లి, అక్టోబర్ 28(జనంసాక్షి):**

కార్మికుల ఐక్య పోరాటాలతో కార్మికులకు రావలసిన లాభాల వాటాను సాధించుకున్నారని, నేడు 5 వేల 500 రూపాయలు జమ అవుతున్నాయని, ఇది కార్మికుల ఐక్య పోరాట విజయమని ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ అన్నారు. కార్మికుల హక్కులను, సమస్యలను పోరాటం ద్వారానే సాధించుకోవడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా తమ సమస్యల పరిష్కారం కోసం జిఎం ఆఫీస్ ముందు ధర్నాకు హెడ్ ఆఫీస్ ముందు ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న కార్మిక వర్గానికి విప్లవ ధన్యవాదాలు తెలిపారు.సమస్యల పరిష్కారంకోసం ఐక్య ఉద్యమాలే శరణ్యమని అన్నారు. భవిష్యత్తు లో మన సమస్యల పరిష్కారం కోసం కార్యక్రమాలు నిర్వహించాలని కార్మిక వర్గం భాగస్వాములు కావాలని కోరారు.సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించకపోతే ఏ సమస్యలు పరిష్కారం కావు అనేది మనకు బోనస్ సమస్య ఉదాహరణగా నిలుస్తుందన్నారు. కార్మిక వర్గం తమ సమస్యల పరిష్కారం కోసం శక్తి వంచన లేకుండా ప్రయత్నిస్తా రని ఆశిస్తున్నామన్నారు.ఎల్ ఎస్ ఎన్ కార్మిక వర్గానికి ఐ ఎఫ్ టి యు పేరుపేరునా ఉద్యమ అభినందనలు తెలియ చేస్తుందన్నారు.

# ప్రభుత్వ భూములపై ‘అధికార’ రాబందులు?

- నగరం నడిబొడ్డున ఎన్ఎస్‌పీ స్థలంలో పట్టపగలే కబ్జాల పర్వం
- కోట్ల విలువైన జ్యుడీషియల్ డిపార్ట్‌మెంట్ భూమిపై కన్నేసిన ఓ మంత్రి ‘చోటా’ అనుచరుడు
- కబ్జా స్థలానికి అధికారుల నోటీసులు..
- కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకోవాలి: సీపీఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్

**ఖమ్మం బ్యూరో (జనంసాక్షి) :**

ఖమ్మం నగరంలో భూబకాసురుల ఆగడాలు హద్దు అదుపు లేకుండా సాగుతున్నాయి. నగరం నడిబొడ్డున, అత్యంత విలువైన ప్రభుత్వ స్థలాలను సైతం అధికార పార్టీ నేతలు వదిలిపెట్టడం లేదు. అధికార పార్టీ అండదండలతో బడా నాయకుల నుంచి గల్లీ స్థాయి చోటా నాయకుల వరకు భూ ఆక్రమణలే ధ్యేయంగా చెలరేగిపోతున్నారు. తాజాగా సాక్షాత్తూ జ్యుడీషియల్ డిపార్ట్‌మెంట్‌కు కేటాయించిన అత్యంత విలువైన ప్రభుత్వ భూమిపైనే కబ్జాదారుల కన్ను పడటం నగరంలో తీవ్ర కలకలం రేపుతోంది.



**రూ.కోట్ల విలువైన భూమిపై కన్ను?**

ఎన్ఎస్‌పీ పాత క్యాంప్ పరిధిలో న్యాయశాఖ అవసరాల కోసం గతంలో కేటాయించిన స్థలాన్ని టార్గెట్ చేస్తూ పట్టపగలే ఆక్రమణల పర్వానికి తెరతీశారు. నగరంలో ప్రధాన వాణిజ్య ప్రాంతానికి సమీపంలో ఉండటంతో ఈ భూమి మార్కెట్ విలువ రూ.కోట్లలో పలుకుతోంది. అధికార పార్టీకి చెందిన ఓ ముఖ్య ప్రజాప్రతినిధి, ఓ మంత్రి ప్రధాన అనుచరుడిగా చలామణీ అవుతున్న ఒక ‘చోటా’ నేత కనుసన్నల్లోనే ఈ కబ్జా దందా సాగుతున్నట్లు తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గత కొద్ది రోజులుగా పథకం ప్రకారం హద్దులు మార్చడం, చదును చేయడం వంటి పనులు బహిరంగంగానే సాగిస్తున్నారు.

**నోటీసులకే పరిమితమైన అధికారులు?**

ఈ వ్యవహారం బహిర్గతం కావడం, స్థానికుల నుంచి ఫిర్యాదులు వెల్లువెత్తడంతో ఎట్టకేలకు అధికార యంత్రాంగం కదిలింది. సంబంధిత శాఖ అధికారులు క్షేత్రస్థాయికి చేరుకుని ఆక్రమణదారులకు నోటీసులు జారీ చేశారు. అయితే, కేవలం నోటీసులతో చేతులు దులుపుకోవడం కాకుండా, ఇంతటి బరితెగింపునకు పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయకపోవడం వెనుక రాజకీయ ఒత్తిళ్లు ఉన్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**కలెక్టర్ తక్షణమే జోక్యం చేసుకోవాలి: సీపీఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రంమ్న**

నగరంలో రోజురోజుకూ పెరిగిపోతున్న భూ ఆక్రమణలపై సీపీఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన ప్రజాప్రతినిధులు, వారి అనుచరులే భూముల దోపిడీకి పాల్పడటం సిగ్గుచేటని ఆయన మండిపడ్డారు. న్యాయశాఖ భూములకే రక్షణ లేకపోతే సామాన్యుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. జిల్లా కలెక్టర్ ఈ వ్యవహారంలో తక్షణమే జోక్యం చేసుకుని, సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించేందుకు యత్నించిన మంత్రి అనుచరుడితో పాటు సహకరించిన వారిపై పీడీ యాక్ట్, క్రిమినల్ కేసులు నమోదు చేసి జైలుకు పంపాలని, లేనిపక్షంలో ప్రజా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని విక్రమ్ హెచ్చరించారు.



## గుండాలను కరువు మండలంగా ప్రకటించాలి

**బీఆర్ఎస్ నాయకులు మోకాళ్ళ వీరస్వామి, గడ్డం వీరన్న**

**గుండాల,23 అక్టోబర్ (జనం సాక్షి):**
గుండాల మండలాన్ని కరువు జాబితాలో చేర్చి రైతాంగాన్ని ఆదుకోవాలని బీఆర్ఎస్ మండల నాయకులు మోకాళ్ళ వీరస్వామి, గడ్డం వీరన్న డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, ఎల్నినో ప్రభావంతో వర్షాలు లేక వరి, మొక్కజొన్న, పత్తి పంటల సాగుకు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. చుట్టుపక్కల మండలాలను కరువు జాబితాలో చేర్చి గుండాలను విస్మరించడం అన్యాయమన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి గుండాలను కరువు మండలంగా ప్రకటించకపోతే మండలంలోని అన్ని గ్రామాల్లో నిరసనలు చేపట్టడంతో పాటు పినపాక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గడ్డం రమేష్, నిట్ట రాములు, పొంబోయిన సుధాకర్, కుంజ సుధాకర్, దబ్బా గిరిబాబు, మొక్క ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మండల దీక్ష స్వీకరించిన 25 మంది అయ్యప్ప స్వాములు

**మద్దుకూరు అయ్యప్ప ఆలయంలో ఆధ్యాత్మిక కార్యక్రమం**



**అన్నపురెడ్డిపల్లి, అక్టోబర్ 28, జనం సాక్షి:**
మద్దుకూరులోని అయ్యప్ప స్వామి ఆలయంలో అన్నపురెడ్డిపల్లి మండలం రాజాపురం గ్రామానికి చెందిన అయ్యప్ప స్వాములు మండల దీక్షను స్వీకరించారు. రాజాపురం గ్రామానికి చెందిన వెంకట గౌడ్ రంగా గురుస్వామి ఆధ్వర్యంలో, చంద్రుగొండ పెద్దయ్యగారి నేతృత్వంలో మొత్తం 25 మంది అయ్యప్ప స్వాములు భక్తిశ్రద్ధలతో మండల దీక్ష చేపట్టారు. అయ్యప్ప స్వామి నామస్మరణతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. దీక్ష స్వీకరించిన స్వాములు మండల కాలం పాటు నియమ నిష్ఠలతో స్వామివారిని ఆరాధిస్తూ దీక్షను కొనసాగించనున్నారు.

## ప్రమాదకర గుంతకు తక్షణ మరమ్మతులు

**- సబ్ కలెక్టర్ ఆదేశాలతో స్పందించిన ఆర్అండ్బీ అధికారులు**

**భద్రాచలం అక్టోబర్ 28 (జనంసాక్షి)**
అర్నాబ్ తుపాను హెచ్చరికల నేపథ్యంలో ప్రజల భద్రతకు ప్రాధాన్యమిస్తూ భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ తక్షణ చర్యలు చేపట్టారు. భద్రాచలం నుంచి చర్లకు వెళ్లే రహదారిపై గిరిజన సంక్షేమ గురుకుల కళాశాల సమీపంలో ప్రమాదకరంగా ఉన్న గుంతను గుర్తించి, వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఆర్అండ్బీ అధికారులను ఆదేశించారు. సబ్ కలెక్టర్ ఆదేశాలతో స్పందించిన అధికారులు వెంటనే గుంతను పూడ్చి రహదారికి మరమ్మతులు పూర్తి చేశారు. భారీ వర్షాల సమయంలో రహదారులపై ప్రమాదాలు జరగకుండా సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టడంలో భాగంగా ఈ చర్య తీసుకున్నారు.








## నేడు ఇల్లందులో జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సభను విజయవంతం చేయండి

**కామేపల్లి, అక్టోబర్ 28 (జనంసాక్షి):**
ఇల్లందు మార్కెట్ యార్డులో గురువారం మధ్యాహ్నం 3:00 గంటలకు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సభ ను విజయవంతం చేయాలని. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు బుధవారం ఓ ప్రకటనలో పిలుపు నిచ్చారు. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అధ్యక్షతన జరిగే ఈ సభకు రాష్ట్ర పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు దేవి ప్రసన్న పట్ట భద్రుల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమరెడ్డి పాల్గొంటారని తెలిపారు. కాంగ్రెస్ జిల్లా నాయకులు వివిధ హోదాలో ఉన్న చైర్మన్లు వైస్ చైర్మన్లు,మండల యూత్ కాంగ్రెస్,ఎన్ ఎస్ యు ఐ,మహిళా కాంగ్రెస్,ఓబీసీ,కిసాన్ కాంగ్రెస్,అధ్యక్షులు,డైరెక్టర్లు, సర్పంచులు, ఉపసర్పంచులు, మండల నాయకులు. గ్రామ శాఖ పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు,పట్టభద్రులు తప్పకుండా హాజరు కావాలని ఆయన కోరారు.

## ఘనంగా మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు

**- ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ**



**బూర్గంపహాడ్ అక్టోబర్ 28 (జనంసాక్షి)**
తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలను బూర్గంపహాడ్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవిస్తూ ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. వేడుకల్లో భాగంగా బూర్గంపహాడ్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మాజీ ఎంపీపీ కైపు రోసి రెడ్డి, లక్ష్మీపురం మాజీ ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పులపల్లి సుధాకర్రెడ్డి, బూర్గంపహాడ్ గ్రామ సర్పంచ్ మంద నాగరాజు, మారం వెంకటేశ్వర్ రెడ్డి, లక్ష్మీపురం సర్పంచ్ బాదం వెంకటేశ్వర రెడ్డి, పలు గ్రామాల సర్పంచులు, మహిళా సర్పంచులు, ఉపసర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు భజన ప్రసాద్, ఇంగువ రమేష్, వారాల వేణు, బెల్లంకొండ వాసుదేవరావు, కాంగ్రెస్ బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు బర్ల నాగమణి, వెంకట రమణ, దాసరి సాంబ, కేసుపాక రాజేష్, చిప్ప రాజు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, మహిళా నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సిబ్బంది ప్రజల క్షేమం కోసం అప్రమత్తంగా ఉండాలి

**కొత్తలింగాల 33/11 కె.వి సబ్స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన ఏడిఈ యాదిగిరి**

**వర్షాలతో ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశం**



**కామేపల్లి, అక్టోబరు 28 (జనంసాక్షి):**
తుఫాను ప్రభావంతో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో విద్యుత్ సిబ్బంది, ఆపరేటర్లు విధుల్లో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ శాఖ ఏడీఈ ఎం.యాదగిరి ఆదేశించారు. మండలంలోని కొత్తలింగాల గ్రామంలోని 33/11 కేవీ విద్యుత్ సబ్స్టేషన్ను బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహణ రికార్డులు, లాగ్బుక్లను పరిశీలించి ప్రాంతీయ విద్యుత్ సరఫరా తీరుపై ఆరా తీశారు.?అనంతరం ఆయన మాట్లాడుతూ ఈదురుగాలులు, వర్షాల వల్ల స్తంభాలు వాలినా, విద్యుత్ లైన్లు తెగిపడినా తక్షణమే స్పందించి పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు, రైతులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు ప్రమాదాలు జరగకుండా ముందస్తుగా రక్షణ చర్యలు తీసుకోవాలన్నారుఈ కార్యక్రమంలో కొత్త లింగాల ఏఈ ఎన్.శ్రీనివాసులు, సబ్స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**అర్నబ్ తుఫాన్ నేపథ్యంలో**

## రైతులు అప్రమత్తంగా ఉండాలి

**సింగిల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి**



**రామన్నపేట, అక్టోబర్ 28 ( జనంసాక్షి):**
అర్నబ్ తుఫాన్ కారణంగా తుఫాన్ నుండి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని, కావున కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు తమ ధాన్యం తడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రామన్నపేట సింగిల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి సూచించారు. స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ రైతులు తమకు అవసరమైన టార్పాలిన్స్ ను అందుబాటులో ఉంచుకోవాలని, అందరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

## డిసెంబర్ 1న రుద్రసహిత కాలభైరవ మహాయజ్ఞం

**సూర్యాపేట (జనంసాక్షి):**
హిందూ ధర్మంలో ప్రతి హిందువు సంవత్సరానికి ఒక్కసారైనా యజ్ఞం వ్రతం నిర్వహించాలని వేదాలు చెబుతున్నాయని ఏ హోమము, వ్రతాలు చేయలేని భక్తజనులు, పేదల కోసం సూర్యాపేట జిల్లా కేంద్రంలో శ్రీబాల మానస మహా విద్యాపీఠం ఆధ్వర్యంలో శ్రీరుద్ర సహిత కాలభైరవ మహా యజ్ఞం నిర్వహిస్తున్నట్లు పీఠాధిపతులు లక్ష్మీనారాయణ సద్గురు భవాని స్వామిజీ తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని యర్రంశెట్టి ఉపేందర్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మహాయజ్ఞంకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. సమాజ శ్రేయస్సు కోరి మానవ కర్మలను తొలగించేందుకు పరమహంస పరిరజాకాచార్యులు సుదర్శన ఆశ్రమ స్వామిజి ఆశీస్సులతో 1008 మంది దంపతులచే మొట్టమొదటిసారిగా 2012లో లక్ష్మీనారాయణ యాగం, 2015లో రెండవసారి శ్రీచక్ర మహాయజ్ఞం, మూడవసారి 2020లో శ్రీమానసాదేవి మహా యజ్ఞం, నాలుగవసారి శ్రీమహా మృత్యుంజయ పశుపతాస్త్ర మహాయాగం, ఐదవసారి 2024లో మహాలలిత యజ్ఞం, ఆరవసారి 2025లో ధన్వంతరి సహిత హనుమాన్ మహా యజ్ఞం, ఏడవసారి 2026లో రాజ శ్యామల మహాయజ్ఞం, ఎనిమిదవ సారి 2026లో శ్రీవాసవి కన్యక పరమేశ్వరి మహా యాగము నిర్వహించడం జరిగిందన్నారు. ప్రస్తుతం తొమ్మిదవ సారి డిసెంబర్ 1న 1116 మంది దంపతులచే శ్రీరుద్ర సహిత కాలభైరవ మహా యజ్ఞాన్ని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తిరుమల నగర్ లో నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు ఈ యజ్ఞంలో పాల్గొనేలా కేవలం 1516 రూపాయలు చెల్లించి హోమంలో పాల్గొనే అవకాశాన్ని తమ ట్రస్టు కల్పిస్తుందన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని నవంబర్ 30, డిసెంబర్ 1న జరిగే కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ షేక్ జహీర్, నాయకులు సలిగంటి వీరేందర్, యర్రంశెట్టి ఉపేందర్ తులసి, సంకురిశెట్టి పరమేష్ సబిత, ప్రసాదు, వాసుదేవరావు సరళ, ఆనందరావు అనిత, శ్రీనివాస్ రెడ్డి ఉమా, సంజీవరెడ్డి ఉదయశ్రీ ,శ్రీనివాస్ రెడ్డి పద్మ , రాంరెడ్డి రమ, వెంకట్ రెడ్డి కళావతి, శ్రీనివాసరావు శిల్ప, లక్ష్మారెడ్డి సంధ్య, ట్రస్టు సభ్యులు జెట్టి రవికుమార్, రాజిరెడ్డి, శ్రావణ్ కుమార్, క్రాంతికుమార్, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





## తుమ్మలచెరువును గోదావరి జలాలతో నింపి రబీ పంటకు సాగునీరు అందించాలి

**రైతుల సంతకాలతో ఇరిగేషన్ డీఈకి సీపీఎం వినతిపత్రం.. హామీ అమలు చేయకుంటే ఉద్యమం**

**అశ్వాపురం, అక్టోబర్ 28 (జనంసాక్షి):** తుమ్మలచెరువు ఆయకట్టు రైతులకు రబీ పంట సాగు కోసం పూర్తిస్థాయిలో నీరు అందించాలని సీపీఎం అశ్వాపురం మండల కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు రైతుల సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని బుధవారం మారెళ్లపాడు ఇరిగేషన్ డీఈ శ్రీనివాస్‌కు అందజేసింది. ఖరీఫ్ సీజన్‌లో తుమ్మలచెరువు కింద సాగునీరు పూర్తిస్థాయి లో అందకపోవడంతో రైతులు పంటలు సాగు చేయలేకపోయారని సీపీఎం నాయకులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో గోదావరి జలాలతో తుమ్మలచెరువును పూర్తిగా నింపి, రైతులకు సాగునీరు అందిస్తామని మంత్రులు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు. ఇప్పటికే ఖరీఫ్ పంట సాగు చేయలేక నష్టపోయిన రైతులకు రబీ సీజన్‌లోనైనా నీరు అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతుల సాగునీటి సమస్యను అధికారులు, ప్రజాప్రతినిధులు తక్షణమే పరిష్కరించాలని, లేనిపక్షంలో రైతులను కలుపుకొని ఆందోళన చేపడతామని సీపీఎం మండల కమిటీ హెచ్చరించింది. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు గద్దల శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు బద్దం శంబిరెడ్డి, దండి రాములు, పగడాల అశోక్‌రెడ్డి, పినికేసి సుధాకర్‌రెడ్డి, తూము వెంకన్న, సర్గం రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

## ఫోక్సో చట్టం పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలి

**జూనియర్ సివిల్ జడ్జి, మొహమ్మద్ గౌస్ బాషా**



**తుంగతుర్తి అక్టోబర్ 28 (జనంసాక్షి)** ఫోక్సో చట్టంపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని తుంగతుర్తి జూనియర్ సివిల్ జడ్జి మొహమ్మద్ గౌస్ బాషా అన్నారు, ఆదివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు ఫోక్సో చట్టంపై అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాల వయస్సులోపు పిల్లలల ను లైంగిక వేధింపులు, లైంగిక దాడి మరియు అశ్లీలత నుండి రక్షించడానికి భారత పార్లమెంటు రూపొందించిన ప్రత్యేక చట్టం ఫోక్స్ చట్టం అని అన్నారు, బాలబాలికలను లైంగిక. వేదింపులు, లైంగిక దాడులు, అత్యాచారాలనుండి రక్షించడానికి చట్టం రూపొందించారని అన్నారు,. శరీర భాగాలను లైంగిక ఉద్దేశం తో తాకడం , లైంగిక ఉద్దేశం తో. మాట్లాడం లేదా సైగలు చేయడం లాంటివీ. లైఃగిక నేరం కిందకే వస్తుంది అని అన్నారు, ఈ చట్టం వర్తించిన వారికి కనీసం 20.సంవత్సరాల శిక్ష, జీవితకాలం శిక్ష విధించ వచ్చును అని అన్నారు, కొన్ని తీవ్రమైన కేసులలో. మరణ శిక్ష కూడా విధించబడుతుంది అన్నారు, బాలికల పై అత్యాచారం అనేది మానవత్వం పై జరిగే దాడి అని అన్నారు, ఆడ పిల్లలను, బద్రతతో, స్వేచ్ఛతో ఆత్మగౌరవం తోఎదిగే సమాజాన్ని నిర్మిద్దాం అని అన్నారు, నేరస్తులను కఠినంగా శిక్షిద్దాం భాదిత బాలల కు న్యాయం, రక్షణ, కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు, ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎ. జ్ఞాన సుందర్,సెక్రెటరీ హరిచరణ్, కె. వెంకటేశర్లు ట్రెజరర్ బి.సతీష్, వజీర్, వేణురాజ్, నాగారాజు,సైదులు,. తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరిలో నీటి ఎద్దడి రాకుండా చర్యలు చేపట్టాలి

**మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేత**



**భువనగిరి, అక్టోబర్ 28 (జనంసాక్షి)** ఎల్‌నినో ప్రభావంతో భువనగిరి పట్టణంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టి, ప్రజలకు నిరంతర నీటి సరఫరా అందించాలని 31వ వార్డు కౌన్సిలర్ సుమయ్యా తబస్సుమ్ షఫీక్ అహ్మద్, బానోత్ జ్యోతి, బానోత్ అనుషా తదితరులు మున్సిపల్ కమిషనర్‌ను కోరారు. ఈ మేరకు వినతిపత్రం అందజేశారు.మెట్రో వాటర్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడితే ప్రత్యామ్నాయ నీటి వనరులు సిద్ధం చేయాలని, బోర్ల మరమ్మతులు, నీటి ట్యాంకులు, అవసరమైన చోట్ల ట్యాంకర్ల ద్వారా సరఫరాకు ముందస్తు ఏర్పాట్లు చేయాలని విజ్ఞప్తి చేశారు. వేసవి తీవ్రత పెరగకముందే పటిష్ట ప్రణాళికతో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు.

## జాతీయస్థాయి కథల పోటీలో వెలుగుపల్లి విద్యార్థుల ప్రతిభ



కుమ్మరి వైష్ణవి



**తుంగతుర్తి అక్టోబర్ 28 (జనం సాక్షి) :** బాలల దినోత్సవం సందర్భంగా బాల చెలిమి నిర్వహించిన జాతీయ బాలల కథల పోటీలో ఉభయ రాష్ట్రాల లోని వివిధ పాఠశాలల నుండి వచ్చిన కథల్లో 63 ఉత్తమ కథలుగా ఎంపిక అయ్యాయని అందులో భాగంగా వెలుగుపల్లి పాఠశాల నుండి ఇద్దరు విద్యార్థినులు రాసిన కథలు ఉత్తమ కథలుగా ఎంపికయ్యాయని పోటీల నిర్వాహకులు వేద కుమార్, గరిపెల్లి అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు. తుంగతుర్తి మండలం వెలుగు పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎల్లంల సాత్విక రాసిన కథ "కుందేలు స్వార్థం", కుమ్మరి వైష్ణవి రాసిన కథ "చెప్పుడు మాటలు" కథలు ఉత్తమ కథలుగా ఎంపికైనట్లు నిర్వాహకులు తెలిపారు. విజేతలైన విద్యార్థులను, ఈ విద్యార్థులకు గైడ్ టీచర్లుగా వ్యవహరించిన తెలుగు ఉపాధ్యాయులు శీల అవిలేను ను నిర్వాహకులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, వెలుగు పల్లి గ్రామస్తులు అభినందించారు.



## మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలో కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే కనకయ్య

**టేకులపల్లి, అక్టోబర్ 28(జనంసాక్షి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండల కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర రెవెన్యూ, పౌరసర ఫరాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను బుధవారం కాంగ్రెస్నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలను జరిపారు. మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలను టేకులపల్లి మండల పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్కినేని శ్యామ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని స్థానిక నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఆయన చేతుల మీదుగా కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లను పంచిపెట్టారు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి పొంగులేటికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, ఆయన మరెన్నో ఉన్నతమైన పదవులను అలంకరించాలని, ప్రజా సేవలో మరింతగా ముమ్ముందుకు సాగాలని అన్నారు. ఆయన ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ప్రజా సేవలో మరెన్నో విజయాలు సాధిస్తూ ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్, కోయగూడెం మాజీ సర్పంచ్ కోరం ఉమా సురేందర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్కినేని శ్యామ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈది గణేష్, కుంటల గ్రామపంచాయతీ సర్పంచ్ మోకాళ్ళ పోశాలు, పెగలపాడు సర్పంచ్ కోరం హనుమంతు, కోయగూడెం సర్పంచ్ కోరం సుభాష్ చంద్రబోస్, ఉప సర్పంచులు ఉండేటి చెన్నయ్య, చేతుల నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ లు ఇస్లావత్ రెడ్యా నాయక్, బానోతు భద్రు, బోడ సరిత, వీరభద్రం, నర్సింగ్ లక్ష్మయ్య, గుడిపూడి కృష్ణర్జున రావు, భూక్య సర్దార్, బానోత్ రవి, భూక్య ఈశ్వర్, రమేష్, దేవ్ సింగ్,నగేష్, కుమార్, లాలు,ఇస్లావత్ గణేష్,సాయి, శేఖర్,సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో ప్రభావాన్ని తట్టుకోవడానికి ముందస్తు చర్యలు

- ప్రతి ఇంటికీ ఇంకుడు గుంత నిర్మాణమే లక్ష్యం
- భూగర్భ జలాల పెంపుదలకు హాలియా మున్సిపల్ కమిషనర్ కె. రవీందర్ రెడ్డి ప్రత్యేక కార్యాచరణ

**హాలియా, జనం సాక్షి అక్టోబర్ 28:** ప్రకృతి వనరుల పరిరక్షణ, భూగర్భ జలాల పెంపుదల, భవిష్యత్తులో తలెత్తే నీటి ఎద్దడి సమస్యలను నివారించడమే లక్ష్యంగా హాలియా పురపాలక సంఘం ప్రత్యేక కార్యాచరణకు శ్రీకారం చుట్టింది. ఎల్‌నినో ప్రభావంతో వచ్చే రోజుల్లో వర్షపాతం, నీటి లభ్యతలో మార్పులు సంభవించే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని హాలియా మున్సిపల్ కమిషనర్ కె. రవీందర్ రెడ్డి సూచించారు.

**ప్రతి ఇంటికీ ఇంకుడు గుంత**

వర్షపు నీటిని వృథాగా వదిలేయకుండా భూమిలోకి ఇంకింపజేయడం ద్వారా భూగర్భ జలాలను గణనీయంగా పెంపొందించుకోవచ్చని కమిషనర్ కె. రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. భవిష్యత్తులో నీటి సమస్యలు తీవ్రతరం కాకుండా ఉండాలంటే ప్రతి ఇంటి యజమాని తమ బాధ్యతగా ఇంకుడు గుంతాన్ని నిర్మించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

వ్యక్తిగత ఇళ్లలో ఇంకుడు గుంతల నిర్మాణం వల్ల వర్షపు నీటి సంరక్షణకు తోడ్పాటు లభించడమే కాకుండా, పర్యావరణ పరిరక్షణకు కూడా దోహదపడుతుందని ఆయన వివరించారు. వర్షపు నీటిని భూగర్భంలోకి చేర్చడం ద్వారా భూగర్భ జలాల మట్టం పెరిగి, భవిష్యత్తు తరాలకు నీటి భద్రత లభిస్తుందని తెలిపారు.

**ఇందిరమ్మ ఇళ్లకు ప్రాధాన్యత**

హాలియా పురపాలక సంఘ పరిధిలో కొత్తగా మంజూరైన ఇందిరమ్మ ఇళ్లలో ప్రతి ఇంటికీ ఇంకుడు గుంత నిర్మాణం చేపట్టేలా మున్సిపల్ అధికారులు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ఇందులో భాగంగా వార్డు అధికారులు, బిల్ కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ నిర్వహిస్తూ, ఇళ్ల నిర్మాణంతో పాటు ఇంకుడు గుంతల నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచిస్తున్నారు.

ప్రతి ఇంటి యజమానికి ఇంకుడు గుంతల ఆవశ్యకతను వివరించి, వర్షపు నీటి సంరక్షణ వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పిస్తున్నారు. కేవలం ఇళ్ల నిర్మాణానికే పరిమితం కాకుండా, నీటి సంరక్షణ చర్యలను కూడా అంతే ముఖ్యంగా పరిగణించాలని అధికారులు స్పష్టం చేస్తున్నారు.

**ప్రజల భాగస్వామ్యమే కీలకం**

నీటి సంరక్షణ కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని మున్సిపల్ అధికారులు పేర్కొన్నారు. ప్రతి ఇంటిలో ఇంకుడు గుంత నిర్మాణం, వర్షపు నీటి సంరక్షణ, నీటిని పొదుపుగా వినియోగించడం వంటి చిన్న చర్యలే




భవిష్యత్తులో పెద్ద మార్పులకు దారితీస్తాయని వారు అభిప్రాయపడ్డారు.

ప్రజల భాగస్వామ్యం, అధికారుల సమన్వయంతో భూగర్భ జలాలను పెంపొందించి, నీటి కొరతను అధిగమించే దిశగా హాలియా పురపాలక సంఘం ముందుకు సాగుతోంది. ప్రతి ఇంటిలో ఇంకుడు గుంత నిర్మాణాన్ని ప్రోత్సహించడం ద్వారా హాలియాను నీటి సంరక్షణలో ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యమని అధికారులు తెలిపారు.

# ప్రివిలేజ్ ఫీజుతో బజారున పడుతున్న బార్లు

**ఖమ్మం కార్పొరేషన్, అక్టోబర్ 28 ( జనంసాక్షి)**
కొత్త ప్రివిలేజ్ ఫీజుతో రోడ్డున పడుతున్న బార్లు.ఇప్పటికే అనేక సమస్యలతో నష్టాల్లో కొనసాగుతున్న బార్లపై కొత్తగా విధించిన ప్రివిలేజ్ ఫీజు మరింత ఆర్థిక భారాన్ని మోపుతోంది. బార్ యజమానులతో పాటు వాటిపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాల మనుగడను ప్రశ్నార్థకంగా మారుస్తోంది.ఖమ్మం నగరం చుట్టుపక్కల రోజురోజుకూ పెరుగుతున్న దాబాలు, బెల్ట్ షాపుల్లో మద్యం విక్రయాల కారణంగా బార్ల అమ్మకాలు తీవ్రంగా దెబ్బతింటున్నాయి.ప్రతి రెండేళ్లకోసారి ప్రకటించే మద్యం పాలసీ ద్వారా కొత్త వైన్ షాపులు పెరుగుతుండటంతో బార్ల వ్యాపారంపై మరింత ప్రభావం పడుతోంది. ఖమ్మం మున్సిపాలిటీ నుంచి కార్పొరేషన్‌గా మారిన నేపథ్యంలో పెరిగిన బార్ లైసెన్స్ ఫీజులు యజమానులపై అదనపు ఆర్థిక భారంగా మారాయి. బార్ లైసెన్స్‌పై లభించే ఏడు రెట్ల మద్యం స్టాక్‌ను పూర్తిస్థాయిలో లిఫ్ట్ చేయలేకపోతున్నాము. దీంతో ఇన్వాయిస్ ధరకు, ఎంఆర్‌పీకి మధ్య లభించే లాభ శాతాన్ని కూడా బార్లు కోల్పోతున్నాయి.



**ఉపాధి కోల్పోయే ప్రమాదంలో కార్మికులు:**
ఒక్కో బార్‌పై ఆధారపడి దాదాపు 20 నుంచి 30 మంది ఉపాధి పొందుతున్నారు. ప్రివిలేజ్ ఫీజు భారం ఇలాగే కొనసాగి బార్లు మూతపడితే, వీరంతా ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉంది. వీరి కుటుంబాల జీవనాధారం ప్రశ్నార్థకంగా మారుతుంది. ఏడాదికి రూ.30 లక్షల వరకు అదనపు భారం: కొత్త ప్రివిలేజ్ ఫీజు కారణంగా ఒక్కో బార్‌పై ఏడాదికి రూ.30 లక్షల వరకు అదనపు ఆర్థిక భారం పడుతోంది. ఇప్పటికే నష్టాల్లో ఉన్న బార్లకు ఈ భారం భరించలేనిదిగా మారుతోంది.కావున ప్రభుత్వం సంబంధిత జీవోపై పునరాలోచించి, బార్ యజమానులకు ఉపశమనం కల్పించాలని కోరుతున్నాము. బార్ యజమానుల కుటుంబా లతో పాటు, ప్రత్యక్షంగా, పరోక్షంగా బార్లపై ఆధారపడి జీవిస్తున్న కార్మికుల కుటుంబాలు రోడ్డున పడకుండా చూడవలసిందిగా ఉభయ ఖమ్మం జిల్లాల బార్ అండ్ రెస్టారెంట్ ఓనర్స్ అసోసియేషన్ విజ్ఞప్తి చేసింది.



# భద్రాచల రామయ్యను దర్శించుకున్న ఎమ్మెల్సీ అంజిరెడ్డి

**భద్రాచలం అక్టోబర్ 28 (జనంసాక్షి)**
మెదక్ -నిజామాబాద్ - ఆదిలాబాద్-కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ చిన్మెల్ అంజిరెడ్డికి భద్రాచలంలో బీజేపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. బుధవారం భద్రాచలం విచ్చేసిన ఆయన శ్రీ సీతారామచంద్ర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆలయ పండితులు ఎమ్మెల్సీకి వేద ఆశీర్వచనం అందజేశారు. అనంతరం దేవస్థాన సూపరింటెండెంట్ లింగాల సాయిబాబు ఆయనను కలిసి ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, వాటి పురోగతిని వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, బీజేపీ ఎస్టీ మోర్చా తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా సంతోష్‌కుమార్, జిల్లా కార్యదర్శి అట్లూరి రఘురామ్, జిల్లా నాయకుడు సాయి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





# భద్రాచలం నూతన ఎంఈఓగా కొడెం పద్మ బాధ్యతల స్వీకరణ

**భద్రాచలం అక్టోబర్ 28 (జనంసాక్షి)**
భద్రాచలం మండల నూతన మండల విద్యాశాఖాధికారిగా (ఎంఈఓ) కొడెం పద్మ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ (ఏటీఏ) సభ్యులు ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఏటీఏ అధ్యక్షుడు రేసు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పద్మను శాలువా, పుష్పగుచ్ఛం, గ్రీన్ పెన్నుతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏటీఏ రాష్ట్ర అధ్యక్షుడు కల్లూరి జయబాబు మాట్లాడుతూ ఉపాధ్యాయుల శాఖాపరమైన సమస్యలను ఉపాధ్యాయ సంఘాల సమన్వయంతో పరిష్కరించాలని కోరారు. విద్యాభివృద్ధిలో భద్రాచలం మండలాన్ని జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషి చేయాలని, విద్యార్థుల్లో విద్యా ప్రమాణాల పెంపునకు ఉపాధ్యాయులకు తగిన సూచనలు, సలహాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏటీఏ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. సత్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శి ఎస్. హనుమంతరావు, రాష్ట్ర మహిళా కార్యదర్శి ఎం. వరలక్ష్మీదేవి, జీవీ రాంప్రసాద్, చిట్టిబాబు, కే. సత్యనారాయణ, రాజేష్, ఎస్. శ్రీదేవి, వాసం ఆదినారాయణ, కే. గాంధీ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటి జన్మదిన కేక్ కట్ చేసిన ఎంఎల్ఏ డాక్టర్ మట్టా రాగమయి

**పెనుబల్లి అక్టోబర్ 28 (జనంసాక్షి)**
రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం పెనుబల్లి మండలం వియంబంజర్ ఆర్కే ఫంక్షన్ హాల్లో మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సత్తుపల్లి ఎం.ఎల్.ఎ శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పార్టీ నాయకులతో కేక్ కట్ చేసి మంత్రి పొంగులేటికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మండల పార్టీ అధ్యక్షుడు పంది వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పెనుబల్లి ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పొంగులేటి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# టేకులపల్లి, ఇల్లందు మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలి

## బేతంపూడి సొసైటీ చైర్మన్ లక్కినేని సురేందర్ రావు డిమాండ్

**టేకులపల్లి, అక్టోబర్ 28(జనంసాక్షి):**
ఎల్ నినో ప్రభావంతో టేకులపల్లి, ఇల్లందు మండలాలలో వ్యవసాయ రైతులు సాగుచేసిన పంటలకు పెట్టుబడులు పెట్టి తీవ్రంగా నష్టపోయారని, రాబోయే రోజుల్లో వారి పరిస్థితులు చాలా దుర్భరంగా మారనున్నందున ఈ రెండు మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని బేతంపూడి సహకార పరపతి సంఘం చైర్మన్ లక్కినేని సురేందర్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులకు విత్తనాలు, ఎరువులు సబ్సిడీపై అందించాలని, పంట రుణాలను పూర్తిగా మాఫీ చేయాలని, వ్యవసాయ శాఖ అధికారులతో క్షేత్రస్థాయిలో పంటలను సర్వే చేయించాలని, రైతులకు నష్టపరిహారం కింద ఎకరానికి రూ. 20 వేలు చొప్పున పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.



# మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు..

## - వృద్ధాశ్రమంలో అన్నదానం

**భద్రాచలం అక్టోబర్ 28 (జనంసాక్షి)**
రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని బుధవారం భద్రాచలంలో వేడుకలు నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసి మంత్రి జన్మదిన వేడుకలను ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాసేవలో మంత్రి మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమానికి నిరంతరం సేవలందించాలని ఆకాంక్షించారు. అనంతరం భద్రాచలంలోని సరోజినీ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించి వృద్ధులకు భోజనం అందించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ, ఉపసర్పంచ్ రత్నం కవిత, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వార్డు సభ్యులు, మహిళా నాయకురాళ్లు, యువజన నాయకులు, మంత్రి అభిమానులు పాల్గొన్నారు.



# పండితాపురంలో ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు

## భారీ కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిన జిల్లా డిసిసిబి డైరెక్టర్ మాజీ జడ్పిటిసి మల్లిబాబు యాదవ్ కొండాయిగూడెం సొసైటీ చైర్మన్ ధనియాకుల హనుమంతరావు



**కామేపల్లి, అక్టోబర్ 28 (జనంసాక్షి):-**
రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి జన్మదిన వేడుకలు మండలంలోని పండితాపురం పశువుల సంత లో పొంగులేటి ప్రధాన అనుచరుడు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్. ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి స్వీట్స్, మిఠాయిలు పంచుకొని టపాసులు పిలిచి ఆనందోత్సవాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్. కొండాయిగూడెం సొసైటీ చైర్మన్ ధనియాకుల హనుమంతరావు మాట్లాడుతూ మాట ఇస్తే తప్పకుండా ఆరు నూరైనా పిలిస్తే ఎక్కడ ఉన్నా నేనున్నానంటూ వచ్చే మంచి మనసున్న పొంగులేటి శీనన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుకుంటున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో కీలకంగా ఉంటూ పేద ప్రజల సంక్షేమం కోసం ఇందిరమ్మ ఇండ్లు, రైతుల కోసం భూభారతి లాంటి ఎన్నో వినూత్న పథకాలు తీసుకొచ్చి అమలు చేస్తున్న ఘనత వారికే దక్కిందని పదిమంది బాగుకోసం తపనపడే మంచి హృదయం గల వ్యక్తి నిండు నూరేళ్లు చల్లగా జీవించాలని,ఆ భగవంతుని కోరుకుంటున్నట్లు మల్లి బాబు యాదవ్ తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న పొంగులేటి అభిమానులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు పొంగులేటికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమ్మినేపల్లి సర్పంచ్ ధారావత్ అనురాధ, ఉపసర్పంచ్ మేకల మల్లికార్జునరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ధనియాకుల మాధవరావు, మేకపోతుల మహేష్, కొమ్మినేని శ్రీనివాసరావు, ఉప్పు గండ్ల వీరభద్రం,శీలం పుల్లయ్య, గుగులోతు రవి, చల్లా మల్లయ్య, బండి ఉపేందర్, మొగిలి శ్రీను, జక్కంపూడి వెంకటేశ్వర్లు, బాదావత్ నాగరాజు,పల్లపు ప్రతాప్,పాటిబండ్ల ప్రసాద్,ఐతనబోయిన విఠల్ రావు, బానోత్ లక్ష్మ, దేరంగుల తిరపయ్య,తురక బిక్షం,దేరంగుల రామారావు,ఎస్ కే సొందు,పగిడిపల్లి రాములు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## కల్లూరు లో కోలాహలంగా రెవిన్యూ మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు



**కల్లూరు అక్టోబర్ 28(జనంసాక్షి)**
తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణం ,సమాచార శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ, పొంగులేటి అభిమానుల ఆధ్వర్యంలో బుధవారం కోలాహలంగా నిర్వహించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని కల్లూరు పట్టణంలో గల వీకేఆర్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటుచేసిన మంత్రి "పొంగులేటి శ్రీనివాసరెడ్డి" జన్మదిన వేడుకల కార్యక్రమానికి సత్తుపల్లి నియోజకవర్గం డైనమిక్ ఎమ్మెల్యే డాక్టర్ మట్టారాగమయి దయానంద్ ముఖ్యఅతిథిగా హాజరై స్థానిక కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, పలువురు ప్రజా ప్రతినిధులు, పొంగులేటి అభిమానులతో కలిసి కేక్ కట్ చేసి ఉల్లాసంగా ఉత్సాహంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పొంగులేటి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరుమున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్, సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ షేక్ రెహానా కమల్ పాషా, కల్లూరు మున్సిపాలిటీ వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి కృష్ణారెడ్డి,,మాజీ ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోట్రు అర్జున్ రావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్రావు, అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, కాటేపల్లి కిరణ్ కుమార్, ఆళ్లకుంట, నరసింహారావు, బొల్లం శంకర్ గౌడ్ ఎస్కే ఉస్మాన్ , యాసా శ్రీకాంత్ ,కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు పొంగులేటి అభిమానులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## టేకులపల్లిని కరువు మండలంగా ప్రకటించాలి
### బీఆర్ఎస్ నాయకుల డిమాండ్

**టేకులపల్లి, అక్టోబర్ 28(జనంసాక్షి):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని టేకులపల్లి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని బీఆర్ఎస్ నాయకుడు లక్కినేని సురేందర్ రావు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో కరువు పరిస్థితులు నెలకొంటున్నప్పటికీ టేకులపల్లి మండలాన్ని కరువు మండలాల జాబితాలో చేర్చకపోవడం దారుణమని అన్నారు. మండలంలో నెలకొన్న వ్యవసాయ పరిస్థితులను ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కరువు మండలాల ఎంపికపై వ్యవసాయ శాఖ అధికారులను ప్రశ్నించగా, శాటిలైట్ ఆధారంగా మండలాలను గుర్తించినట్లు తెలిపారని పేర్కొన్నారు. అయితే టేకులపల్లి మండలంలోని వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని, మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బొమ్మెర్ల వరప్రసాద్, భుక్యా దల్ సింగ్ నాయక్, బర్మావత్ శివకృష్ణ, ఆమెడ రేణుక, కుమ్మరి కిరణ్, తేజావత్ రవి, మౌలానా, రవి నాగభూషణం, పూజారి వెంకట్, బుర్రి వెంకట్ పాల్గొన్నారు.





## భారీ వర్షంలోనూ తగ్గని అభిమానం..
### ఘనంగా పొంగులేటి శీనన్న జన్మదిన వేడుకలు

**చండ్రుగొండ, అక్టోబర్ 28 (జనంసాక్షి):**
రెవెన్యూ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలను చండ్రుగొండ మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా యువత, నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై తమ అభిమానాన్ని చాటుకున్నారు.మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నల్లమోతు వెంకటరమణ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయం వద్ద భారీ కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలిరావడంతో వేడుకల ప్రాంగణంలో సందడి నెలకొంది.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకుంటూ, ప్రజలకు సేవలందిస్తూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని నాయకులు, అభిమానులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో భోజ్యా నాయక్, అంకిరెడ్డి కృష్ణారెడ్డి, చండ్రుగొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపల్లి సురేష్, ఫజల్ భక్ష్, చిన్నంశెట్టి మహేష్, బుంగ శ్రీను, కిరణ్ రెడ్డి, సారెపల్లి శేఖర్, రుక్మిణి, ఇమ్రాన్, భిక్షమయ్య, దారావత్, దారం రసూల్, చిన్నబ్బాయి, శ్రీను, నున్న శ్రీను, రామిశెట్టి వెంకటేశ్వర్లు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు

**మణుగూరు, అక్టోబర్ 28 (జనంసాక్షి):**
ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేస్తూ నియోజకవర్గానికి కోట్ల నిధులు మంజూరు చేసి అభివృద్ధి బాటలు వేసిన తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను బుధవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పినపాక ఎమ్మెల్యే, తెలంగాణ శాసనసభ ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. మొదట మణుగూరు మండలం సమితి సింగారంలోని లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.వారు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ స్వామివారిని ప్రార్థించారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి టపాసులు కాల్చి, ఉత్సాహభరిత వాతావరణంలో సురక్ష బస్టాండు నుంచి. మణుగూరులోని వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను ఆప్యాయంగా పలకరించి, వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. రోగులకు బ్రెడ్, పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా మంత్రి చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేస్తూ, ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రం మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.ప్రజలకు మరింత సేవలందిస్తూ, రాష్ట్ర అభివృద్ధిలో తనదైన పాత్ర పోషించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ రామకృష్ణ, వైద్యులు వైద్య సిబ్బంది, జిల్లా జనరల్ సెక్రటరీ పోలమూరి రాజు, మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు కురం రవి ముదిరాజ్, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్, జిల్లా ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, ముఖ్య నాయకులు, మహిళా అధ్యక్షురాలు, మహిళా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.






## కల్లూరులో అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమానికి శ్రీకారం



**కల్లూరు అక్టోబర్ 28 (జనంసాక్షి)**
కల్లూరు పట్టణంలో జాతీయ రహదారి పక్కన పసుమర్తి వెంకటేశ్వరరావు కు చెందిన భవనంలో(మోర్ సూపర్ మార్కెట్ పై అంతస్తులో)అఖిలభారత అయ్యప్ప ధర్మ ప్రచార కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నుండి అయ్యప్ప దీక్ష చేపట్టిన స్వాములకు అన్నదాన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. తొలి రోజు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రముఖులు "పసుమర్తి చందర్రావు" స్వయంగా దీక్షాపరులకు అన్నప్రసాదాన్ని వడ్డించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎల్ నినో ప్రభావంతో కరువు ముంచుకొస్తున్న తరుణంలో, అయ్యప్ప మాల ధరించిన భక్తులకు దీక్షాకాలం ముగిసే వరకు అన్న ప్రసాదం ఏర్పాటుకు ముందుకు వచ్చిన అన్నదాతలను, కమిటీ సభ్యులను అభినందించారు. శబరిమలై మణికంఠ అయ్యప్ప స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కమిటీ నిర్వాకులు కాటేపల్లి రజనీకాంత్, లంకా అప్పలనాయుడు, పసుమర్తి శ్రీనివాసరావు, భక్తులు , దాతలు, పుర ప్రముఖులు అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ నిర్మూలనపై అవగాహనకు 2కె రన్
### పోలీస్ అమరవీరుల సేవలను స్మరిస్తూ యువతకు సందేశం

**గుండాల,28 అక్టోబర్ (జనంసాక్షి);**
డ్రగ్స్ నిర్మూలనపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు, పోలీస్ అమరవీరుల సేవలను స్మరించుకుంటూ గుండాల సీఐ, ఎస్ఐతో పాటు టి.టి.డబ్ల్యు.ఆర్.జె.సీ., టి.టి.డబ్ల్యు.ఆర్.ఎస్. కళాశాలల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో 2కె రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది, యువత, విద్యార్థులు పాల్గొని మాదకద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.
ఈ సందర్భంగా గుండాల సీఐ తిరుపతి, ఎస్సై శ్రవణ్ కుమార్ మరియు టి.టి.డబ్ల్యు.ఆర్.జె.సీ.,టి.టి.డబ్ల్యు.ఆర్.ఎస్. కళాశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ ఇప్ప సత్యనారాయణ మాట్లాడుతూ, మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, ప్రతి ఒక్కరూ డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని, సమాజంలో డ్రగ్స్ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని ఈ 2కె రన్ ద్వారా సందేశాన్ని అందించారు.



# నల్లగొండ జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించాలి

**౦మానవ హక్కుల కమిషన్ చైర్మన్ డా.షామిమ్ అక్తర్ కి జర్నలిస్టుల వినతి**

**నల్లగొండ ప్రతినిధి,అక్టోబర్ 28,(జనంసాక్షి):** నల్లగొండ జిల్లాలో విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించి, వారి సొంత ఇంటి కలను సాకారం చేయాలని కోరుతూ మానవ హక్కుల కమిషన్ చైర్మన్ డాక్టర్ షామిమ్ అక్తర్ కు జర్నలిస్టులు వినతిపత్రం సమర్పించారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలుస్తున్న జర్నలిస్టుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించాలని వారు కోరారు.సమాజంలో జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నిరంతరం ప్రజల ముందుకు తీసుకువచ్చే జర్నలిస్టులు తమ వ్యక్తిగత జీవితాల్లో మాత్రం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ముఖ్యంగా సొంత ఇల్లు, ఇంటి స్థలం లేక చాలామంది జర్నలిస్టులు అద్దె ఇళ్లలో నివసిస్తూ ఆర్థిక భారాన్ని మోస్తు న్నారని వివరించారు.ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభంగా భావించే మీడియా రంగంలో పనిచేస్తున్న జర్నలిస్టులు సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం శ్రమిస్తున్నారని తెలిపారు. ఎండ, వాన, రాత్రి, పగలు అనే తేడా లేకుండా ప్రజా సమస్యల పరిష్కారం కోసం వార్తా సేకరణలో నిమగ్నమవుతూ తమ వృత్తిపరమైన బాధ్యతలను



నిర్వర్తిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల సమస్యలపై అధికారుల దృష్టిని ఆకర్షిస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు చేరేలా సమాచారాన్ని అందించడంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని వివరించారు.అయితే, సమాజం కోసం నిరంతరం పనిచేస్తున్న జర్నలిస్టుల కుటుంబాలు మాత్రం నివాస సదుపాయాల విషయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యావసర వస్తువుల ధరలు, ఇంటి అద్దెలు పెరుగుతున్న నేపథ్యంలో జర్నలిస్టులపై ఆర్థిక భారం మరింత పెరుగుతోందని తెలిపారు. చాలామంది జర్నలిస్టులకు స్థిరమైన ఆదాయం లేకపోవడంతో కుటుంబ పోషణతో పాటు ఇంటి నిర్మాణం భారంగా మారుతోందని పేర్కొన్నారు.చైర్మన్ మాట్లాడుతూ సమస్య పరిష్కారం కోసం ఉన్నత అధికారులతో మాట్లాడుతానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో జర్నలిస్టులు ఓడపల్లి మధు, ఉపేందర్, మల్లికార్జున్, రామకృష్ణ, హరి, శంకర్, అచ్యుత్, సాయి,శివ తదితరులు పాల్గొన్నారు.

# శివన్నగూడెం ప్రాజెక్టు ఎప్పటికి పూర్తి చేస్తారు?

**౦రాచకొండ గుట్టల్లో రిజర్వాయర్ నిర్మించాలి!**

**౦మునుగోడు, దేవరకొండతో పాటు నారాయణపురం, చౌటుప్పల్ రైతులకు సాగునీరు అందించాలి**

**౦బీజేపీ జిల్లా అధ్యక్షుడు డా. నాగం వర్షిత్ రెడ్డి డిమాండ్**

**మర్రిగూడ, అక్టోబర్ 28 (జనంసాక్షి)** ప్రాజెక్టుల నిర్మాణంలో జాప్యం.. సాగునీటి కోసం రైతుల ఎదురుచూపులు.. ఏళ్లు గడుస్తున్నా పూర్తికాని పనులు.. హామీలు అమలుకు నోచుకోకపోవడంతో అన్నదాతల్లో ఆందోళన నెలకొంటోందని బీజేపీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు డా. నాగం వర్షిత్ రెడ్డి పేర్కొన్నారు. మునుగోడు, దేవరకొండ నియోజకవర్గాల రైతులకు సాగునీరు అందించాలంటే శివన్నగూడెం ప్రాజెక్టు పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే రాచకొండ గుట్టల ప్రాంతంలో రిజర్వాయర్ నిర్మించి సంస్థాన్ నారాయణపురం, చౌటుప్పల్ మండలాల రైతులకు సాగునీరు అందించేలా ప్రభుత్వం సమగ్ర ప్రణాళిక రూపొందించాలని కోరారు. బీజేపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో శివన్నగూడెం ప్రాజెక్టును సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు నిర్మాణం, రైతులకు సాగునీటి సరఫరా, రాచకొండ ప్రాంతానికి నీటిని తరలించే ప్రతిపాదనలపై నాయకులు చర్చించారు.

**రైతుల ఎదురుచూపులకు తెరపడేదెప్పుడు?**

శివన్నగూడెం ప్రాజెక్టు పనుల్లో జాప్యం వల్ల రైతులకు సాగునీరు అందడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని డా. నాగం వర్షిత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వం ఇకనైనా ప్రత్యేక దృష్టి సారించి పనులను వేగవంతం చేయాలని, ప్రాజెక్టు పూర్తికి నిర్దిష్ట గడువు ప్రకటించాలని డిమాండ్ చేశారు. పనుల పురోగతి, నిధుల కేటాయింపు, నీటి సరఫరా లక్ష్యాలపై ప్రజలకు స్పష్టత ఇవ్వాలని కోరారు.

**రాచకొండ గుట్టల్లో రిజర్వాయర్ నిర్మించాలి**

సంస్థాన్ నారాయణపురం, చౌటుప్పల్ మండలాల్లోని రైతులకు సాగునీటి సౌకర్యం కల్పించేందుకు రాచకొండ గుట్టల ప్రాంతంలో రిజర్వాయర్ నిర్మాణాన్ని పరిశీలించాలని బీజేపీ నాయకులు సూచించారు. శివన్నగూడెం ప్రాజెక్టు నుంచి ఎత్తిపోతల పద్ధతిలో నీటిని రాచకొండ రిజర్వాయర్‌కు తరలించి, అక్కడి నుంచి గొలుసుకట్టు చెరువులను నింపేలా ప్రణాళిక రూపొందించాలని కోరారు. ఈ ప్రతిపాదనకు సంబంధించి సాంకేతిక సాధ్యాసాధ్యాలను పరిశీలించి ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

**డిండి ప్రాజెక్టుపై స్పష్టత ఏది?**

ప్రాజెక్టుల విషయంలో రాజకీయ ప్రకటనలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో పనుల పురోగతి ని ప్రజలకు తెలియజేయాలని బీజేపీ నాయకులు పేర్కొన్నారు. డిండి ప్రాజెక్టు విషయం లో కాంగ్రెస్ నాయకులు చేస్తున్న ప్రకటనలపై స్పష్టత ఇవ్వాలని, సాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తన కార్యాచరణను వెల్లడించాలని కోరారు. జిల్లా మంత్రులు, స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఈ ప్రాంత రైతుల సాగునీటి సమస్యపై తక్షణమే స్పందించాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీల అమలుకు కార్యాచరణ ప్రకటించడంతో పాటు శివన్నగూడెం ప్రాజెక్టు పూర్తి లక్ష్య తేదీని వెల్లడించాలని కోరారు.

**సాగునీటి కోసం బీజేపీ పోరాటం**

రైతులకు సాగునీరు అందించడం ప్రభుత్వ బాధ్యత అని బీజేపీ నాయకులు స్పష్టం చేశారు. మునుగోడు, దేవరకొండ నియోజకవర్గాలతో పాటు సంస్థాన్ నారాయణపురం, చౌటుప్పల్ మండలాల రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రాజెక్టుల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. సాగునీటి సమస్య పరిష్కారం కోసం ప్రజల పక్షాన తమ పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో దోనూరు వీరారెడ్డి, యాస అమరేందర్ రెడ్డి, దూదల బిక్షం గౌడ్, పిట్టల శ్రీనివాస్, రాజు యాదవ్, మర్రిగూడ మండల బీజేపీ అధ్యక్షుడు పాత్లావత్ రాజేందర్ నాయక్, యాస అశోక్ రెడ్డి, వేనేపల్లి శ్రీనివాసరావు, కేసరి రవీందర్ రెడ్డి, జిల్లాకుల సైదులు యాదవ్, రాకొండ ప్రదీప్ రెడ్డి, చాపల వెంకటేష్, అంబాల రమేష్, ఆంగోత్ భాస్కర్ నాయక్, పెద్దలు గౌడ్, నూకల మల్లేష్, కుక్కల వెంకటేష్, నవీన్‌తో పాటు తొమ్మిది మండలాల పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర, జిల్లా నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# తిరుమలగిరిలో ప్రజాభిప్రాయ సేకరణ

**సర్వే నంబర్ 72 ప్రభుత్వ భూములపై వెల్లువెత్తిన ప్రతిపాదనలు**

**బొమ్మలరామారం అక్టోబర్ 28 (జనంసాక్షి)** మండలంలోని తిరుమలగిరి గ్రామంలో జాయింట్ కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఆర్డీవో కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జూపిటర్ వెంచర్ ల్యాండ్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు సంబంధించిన క్వారీ ఏర్పాటు ప్రతిపాదనలపై బుధవారం ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించారు.గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 72లో ఉన్న ప్రభుత్వ భూమిలో క్వారీ ఏర్పాటు భూమి లీజు ప్రక్రియకు సంబంధించి ఈ కార్యక్రమాన్ని అధికారులు చేపట్టారు. క్వారీ ఏర్పాటు భూమి లీజు ప్రక్రియకు సంబంధించి కంపెనీ ప్రతిపాదనల నేపథ్యంలో సంబంధిత భూముల, పొల్యూషన్ మొదలగు అంశాలపై స్థానిక ప్రజల ఎన్‌జీఓ ప్రతినిధుల అభిప్రాయాలను అధికారులు సేకరించడం జరిగింది. స్థానిక ప్రజలు వెల్లడించిన పలు అభిప్రాయ లను విన్న అధికారులు ఆ నివేదికను జిల్లా కలెక్టర్ కు సమర్పిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు , ఎన్‌జీఓ ప్రతినిధులు, తిరుమలగిరి , నాగినేనిపల్లి గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, పలువురు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి పోటీలకు సర్వజ్ఞ విద్యార్థుల ఎంపిక



**ఖమ్మం, (జనంసాక్షి) :** ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడా పోటీలలో ఖమ్మంలోని సర్వజ్ఞ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ఛైర్మన్ ఆర్.వి. నాగేంద్ర కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంలో ఆటలు కీలకపాత్ర పోషిస్తాయన్నారు. చదువుతో పాటు క్రీడలకూ సమప్రాధాన్యం ఇస్తూ విద్యార్థుల సర్వాంగీణ వికాసానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయి పోటీలలోనూ రాణించి పాఠశాలకు, జిల్లాకు మంచి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు. వివిధ క్రీడాంశాల్లో టేబుల్ టెన్నిస్ విభాగంలో జి. చర్విక్, ఇ. తరుణ్ (అండర్-17), ఎస్.కె. ఫజల్, ఇ. హరి (అండర్-14), ఫుట్‌బాల్‌లో బి. శ్యామ్, ఎం. శ్రీ అభిరామ్ (అండర్-17), రోహన్ తేజ్ (అండర్-14), రగ్బీలో జి. శశాంక్, ఎం. హ్రిత్విక్ చంద్ర (అండర్-17), జి. భవిష్ (అండర్-14), కబడ్డీలో లోకిత్ చౌహాన్, సి.హెచ్. నిగిత దుర్గ (అండర్-17), వాలీబాల్‌లో తన్విత్ (అండర్-17), హాకీలో ఎం. రోహన్ తేజ్ (అండర్-14), ఖో-ఖోలో తన్మయ్ (అండర్-14) రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. సత్తా చాటిన క్రీడాకారులను పాఠశాల డైరెక్టర్ నీలిమ, ప్రిన్సిపాల్స్, వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించారు.

# నవంబర్ 2 3 తేదీలలో రాష్ట్ర వాలీబాల్ జట్టు ఎంపిక



**కోదాడ( జనంసాక్షి):** ఖేలో ఇండియా యూత్ వాలీబాల్‌బాల, బాలికల రాష్ట్ర జట్టు ఎంపికను నవంబర్ 2, 3 తేదీలలో హైదరాబాద్ నగరంలో ఎల్బీ స్టేడియంలో నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి నల్గొండ జిల్లా ఖేలో ఇండియా ఇంచార్జ్ చందా సుధాకర్‌రెడ్డి బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 25న మిర్యాల గూడెంలో ఖేలోఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా యూత్ వాలీబాల్ పోటీలలో పాల్గొని ఎంపికైన వారందరూ హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో పాల్గొనాలని సూచించారు.



## ఎల్-నినోపై సర్పంచులకు అవగాహన

చండూరు, అక్టోబర్ 28 (జనంసాక్షి)

ఎల్-నినో ప్రభావంతో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులు సూచించారు. బుధవారం చండూరు ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్సో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. జలసిరి పనులను వందశాతం పూర్తి చేసిన చొప్పరివారిగూడెం గ్రామపంచాయతీని కమిషనర్ ప్రత్యేకంగా అభినందించారు. నీటి సంరక్షణకు ప్రాధాన్య మివ్వాలని ఎంపీడీవో బండారు యాదగిరి సూచించారు.

## కురుమ యువ చైతన్య సమితి కమిటీ ఎన్నిక



చండూరు, అక్టోబర్ 28 (జనంసాక్షి)

కురుమ యువ చైతన్య సమితి (కేవైసీఎస్) చండూరు మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా అందిరిక రాజశేఖర్ కురుమ, వర్కింగ్ ప్రెసిడెంట్గా ఆది యాదయ్య కురుమ, ప్రధాన కార్యదర్శిగా బైరుగొండ శ్రీశైలం కురుమ ఎన్నికయ్యారు. జిల్లా అధ్యక్షుడు బండారు శంకర్ కురుమ ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల్లో కమిటీ సభ్యులను ఎంపిక చేశారు.

## జాతీయస్థాయిలో రాణించిన ధరావత్ బిందు
## అభినందించిన కవిత కళాశాల యాజమాన్యం



ఖమ్మం కార్పొరేషన్, అక్టోబర్ 28 (జనంసాక్షి)

కవిత డిగ్రీ కళాశాల విద్యార్థికి జాతీయస్థాయి అథ్లెటిక్ ఛాంపియన్షిప్ లో తెలంగాణ తరుపున గుర్తింపు.ఖమ్మం నగరంలో స్థానిక గట్టయ్య సెంటర్ లోని కవిత డిగ్రీ కళాశాల విద్యార్థినికి 41వ జాతీయస్థాయి జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ లో తెలంగాణ తరుపున ఏడవ స్థానం దక్కించుకుంది ఈనెల 24న. తమిళనాడులో జరిగిన 41వ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ 800 మీటర్ల పరుగు పందెం లో తెలంగాణ తరపున జాతీయ స్థాయి పోటీలలో కవిత డిగ్రీ కళాశాల విద్యార్థిని ధారావత్. బిందు(1. ఃం ఊఇఖ) 7. వ స్థానం కైవసం చేసుకున్నారు ఆ విద్యార్థిని,కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్. రాధాకృష్ణమూర్తి ఆ విద్యార్థిని సత్కరించి అభినందించారు. మరియు , పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. పారుపల్లి. రోజా రాణి మరియు కళాశాల ఫిజికల్ డైరెక్టర్ సిహెచ్. రాజేష్ అధ్యాపకులు , విద్యార్థులు అభినందించారు.

## ప్రమాద బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం

సంస్థాన్ నారాయణపురం. అక్టోబర్ 28. (జనం సాక్షి)

యాదాద్రి భువనగిరి జిల్లా, సంస్థాన్ నారాయణపురం మండలం, మల్లారెడ్డిగూడెం గ్రామంలో ప్రమాద బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల కృష్ణారెడ్డి ఆర్థిక సాయం అందించారు. గ్రామానికి చెందిన కొండూరి నవీన్ బస్సు ప్రమాదంలో మృతి చెందడంతో, ఆయన కుటుంబానికి లక్ష రూపాయలు, గ్రామ సర్పంచ్ అన్నం మల్లేష్ రూ.50 వేల ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా, వాహన ప్రమాదంలో జగిని వెంకటరమణ కాలు విరగడం విషయం తెలుసుకున్న చలమల్ల కృష్ణారెడ్డి ఆయనకు రూ. 25 వేల ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

### రైతులకు అండగా సీసీఐ..
# భూ సమస్యలకు భూ భారతి..

### ఉప్పరపల్లిలో రీ సర్వేపై గ్రామసభ.. ఇందిరమ్మ ఇళ్ల. గృహప్రవేశాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్.,



చింతపల్లి, అక్టోబర్ 28 (జనంసాక్షి)

రైతుల సంక్షేమమే లక్ష్యంగా చింతపల్లి మండల కేంద్రంలోని శ్రీ శివ సాయి కాటన్ జిన్నింగ్ మిల్లులో ఏర్పాటు చేసిన సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ప్రారంభించారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో పత్తి విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు.అనంతరం ఉప్పరపల్లి గ్రామంలో భూ రీ సర్వేపై నిర్వహించిన గ్రామసభలో పాల్గొని, భూ భారతి చట్టంతో భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రైతులు తమ భూములకు సంబంధించిన పత్రాలను సిద్ధంగా ఉంచుకొని సర్వే అధికారులకు సహకరించాలని కోరారు.గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల గృహప్రవేశాల్లో పాల్గొని శు భాకాంక్షలు తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారికి అక్షరాభ్యాసం చేయించి విద్య ప్రాధాన్యాన్ని వివరించారు. కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, అధికారులు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మరియానికేతన్ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు
### లక్ష్య సాధనకు శ్రమించాలి



చండూరు, అక్టోబర్ 28( జనంసాక్షి )

చండూరు మున్సిపల్ పరిధిలోని మరియానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థుల కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాన్ బోస్కో కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ అనూప్ ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. చిన్ననాటి నుండే కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, భావితరాలకు ఆదర్శంగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. తల్లిదండ్రులను, గురువులను ఎప్పుడూ గౌరవిస్తూ వారికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. విద్యతో పాటు క్రమశిక్షణ చాలా ముఖ్యమని, తమ లక్ష్యం (గోల్) ఏమిటో ముందే స్పష్టమైన ప్రణాళికతో ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు. మరియానికేతన్ పాఠశాలలో విద్యనభ్యసించిన ఎంతోమంది విద్యార్థులు గతంలో వివిధ ఉన్నత ఉద్యోగాలలో స్థిరపడ్డారని, ప్రస్తుత విద్యార్థులు కూడా వారిని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా నేటి నుండి విద్యార్థులందరూ "మేము సెల్ ఫోన్ ముట్టము" అనే నినాదంతో ముందుకు సాగి, సాంకేతికతకు బానిస కాకుండా చదువుపై దృష్టి పెట్టాలని హితవు పలికారు.సమాజ సేవపై అవగాహన కల్పిస్తూ.. అనాథ చిన్నారులను, అంగవైకల్యంతో బాధపడుతున్నవారిని పెద్దలను గౌరవించి, తమకు తోచిన ఆర్థిక మరియు సామాజిక సేవ చేసే సంస్కారాన్ని అలవర్చుకోవాలని ఫాదర్ అనూప్ అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ కల్పన, కరెస్పాండెంట్ సిస్టర్ పద్మలత, సిస్టర్ అనూష, సిస్టర్ ప్రియ తదితరులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలి
### ఎంపీడీవో యాదగిరి

చండూరు, అక్టోబర్ 28 (జనంసాక్షి)

గ్రామీణ కూలీలు వ్యవసాయ పనులు లేని సమయంలో ఉపాధి హామీ పథకం ద్వారా కల్పిస్తున్న పనులను సద్వినియోగం చేసుకోవాలని చండూరు ఎంపీడీవో యాదగిరి సూచించారు. చండూరు మండలం ఉడుతలపల్లిలో చేపడుతున్న వీబీజీ రాంజీ పనులను బుధవారం చండూరు ఎంపీడీవో యాదగిరి, ఎంపీఓ కోటయ్య, ఫీల్డ్ అసిస్టెంట్లతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల నిర్వహణ, కూలీల హాజరు, పని కొలతలను పరిశీలించి పలు సూచనలు చేశారు.గ్రామంలోని కూలీలందరూ వ్యవసాయ పనులు లేని సమయంలో ఉపాధి హామీ పనులకు హాజరుకావాలని ఆయన కోరారు. నిర్దేశించిన కొలతల ప్రకారం కూలీలంతా సమిష్టిగా పని చేసి, ప్రతి ఒక్కరూ పూర్తి వేతనం రూ.307 పొందేలా కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఉపాధి అవకాశాలను వినియోగించుకొని, గ్రామీణ కూలీలు ఆర్థికంగా ప్రయోజనం పొందాలని పేర్కొన్నారు.ఉపాధి హామీ పథకం ద్వారా లభించే పనిదినాలను వృథా చేసుకోకుండా గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పనుల్లో పాల్గొని ఉపాధి పొందాలని ఎంపీడీవో యాదగిరి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ కోటయ్య, ఫీల్డ్ అసిస్టెంట్, మేట్లు, గ్రామ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వైద్య శిబిరం,నోట్ బుక్స్ పంపిణీ

రామన్నపేట, అక్టోబర్ 28 (జనంసాక్షి):

ప్రభుత్వ పాఠశాలల విద్యాభివృద్ధికి "దివిస్ లేబొరేటరీస్ లిమిటెడ్" అందజేసిన సామగ్రిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ ఇడెం రాధా శ్రీనివాస్ సూచించారు. బుధవారం రామన్నపేట మండల పరిధిలోని వెల్లంకి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు 'దివిస్' కంపెనీ సమకూర్చిన రూ. 2,27,766 విలువ గల నోటు పుస్తకాలను సర్పంచ్ చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు.అలాగే విద్యార్థుల కోసం దివిస్ లాబొరేటరీస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం, కంటి పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ నరేష్, సరోజ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు చేసి, అవసరమైన మందులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు ఎస్. లింగన్న, ప్రధానోపాధ్యాయులు బి. సురేందర్ రెడ్డి, వి. మోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు, దివిస్ కంపెనీ ప్రతినిధులు బి.గోపి, బి.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొప్పుల అశోక్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఘనంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు

తిరుమలాయపాలెం అక్టోబర్ 28 (జనం సాక్షి) :

తిరుమలాయపాలెం మండల కేంద్రం లో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా నాయకులు రామసహాయం నరేష్ రెడ్డి పాల్గొని రాష్ట్ర రెవెన్యూ , గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ కార్యకర్తలు పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన కేక్ ను కట్ చేసి కార్యకర్తలను తినిపించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రామ సహాయం నరేష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతర శ్రమిస్తున్నారని రాష్ట్రంలో రెవెన్యూ సంబంధిత సమస్యలు పరిష్కారం చేస్తూ భూ భారతి, ఇందిరమ్మ ఇల్లు వంటి అద్భుతమైన సంక్షేమ పథకాలను నీరు పేదలకు అందిస్తున్నారని, నియోజకవర్గ పరిధిలోని గ్రామాల్లో అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులను తీసుకొచ్చి అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నారని, ఇలాగే అన్నివేళలు అందుబాటులో ఉంటూ మరెన్నో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్ మాజీ ఎంపీపీ బోడ మంగీలాల్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం రాజశేఖర్ రామ సహాయం అరవింద రెడ్డి అజ్మీర బాలాజీ షేక్ నజీర్ సర్పంచ్ లు ధరావత్ సుజాత నరసింహారావు ఉప సర్పంచ్ బుర్ర శ్రీనివాస్ వనవాసం నరేందర్ రెడ్డి సంఘ బత్తుల సుమన్ రెడ్డి బోడ విజయ చంద్రు మోర అనిల్ రెడ్డి బానోత్ సిమ్లా నాయక్ నందిపాటి మల్లికార్జున్ గుమ్మడి దేవభిక్షం నునావత్ సమ్మక్క అశోక్ వీరదాసు వినోద మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నల్లమల్ల



ప్రతాప్ కట్టూరి శ్రీనివాస్ రెడ్డి లంజపల్లి శ్రీనివాస్ మాజీ సర్పంచ్ నల్లబెల్లి లింగయ్య రిటైర్డ్ ఎస్ ఐ చుంచు కోటయ్య, బానోతు నాగేష్ సయ్యద్ మదర్ డీలర్ జలా కిరణ్ పల్లె మల్లయ్య అంగిరేకుల సతీష్ షేక్ కరీం పత్తి నాగేశ్వరరావు చీమ లక్ష్మయ్య , గోళ్ళ లింగయ్య అజ్మీర బాలాజీ బానోత్ అనిల్ కుమార్ ముక్కపాటి నాగేశ్వరరావు, గుగ్గిళ్ళ అంబేద్కర్, యువజన కాంగ్రెస్ నాయకులు గుగులోత్ సురేష్ నాయక్, పుసులూరి సురేష్, సిరి గద్దె ఉపేందర్, తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# తిరుమలాయపాలెం మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

## ఏఐయూకేఎస్ డిమాండ్



**తిరుమలాయపాలెం (జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం జీవో ఎం.ఎస్. నంబర్ 3 ద్వారా ఖమ్మం జిల్లాలోని 10 మండలాలను తీవ్ర కరువు మండలాలుగా, మరో 7 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించినప్పటికీ, తిరుమలాయపాలెం మండలాన్ని విస్మరించడం శోచనీయమని అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఏఐయూకేఎస్) తెలంగాణ రాష్ట్ర నాయకులు కమ్మకోమటి నాగేశ్వరరావు అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చుట్టుపక్కల మండలాల న్నింటినీ కరువు మండలాలుగా గుర్తించి, తిరుమలాయపాలెంను వదిలేయడం ఏమాత్రం సమర్థనీయం కాదన్నారు. సాగర్ ఆయకట్టు పరిధిలోని భూములన్నీ సాగునీరు అందక బీడుపడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఖరీఫ్ సీజన్‌లో పంటలు చేతికి రాలేదని, రబీ సాగు చేసే పరిస్థితి అసలే లేదని రైతాంగం తీవ్ర నిరాశలో ఉందన్నారు. ఖమ్మం జిల్లాలోనే తిరుమలాయపాలెం అత్యంత మెట్ట ప్రాంతమని, రాష్ట్రంలో ఎప్పుడు కరువు వచ్చినా మొదటగా ప్రభావితమయ్యేది ఈ మండలమేనని గుర్తు చేశారు. అలాంటి మండలాన్ని కరువు జాబితాలో చేర్చకపోవడం వల్ల ఇక్కడి రైతాంగానికి, వ్యవసాయ కూలీలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని పేర్కొన్నారు. జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తున్న పాలేరు శాసనసభ్యులు, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తన నియోజకవర్గ పరిధిలోని తిరుమలాయ పాలెం మండలంపై ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే స్పందించి తిరుమలాయ పాలెం మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని, లేనిపక్షంలో ప్రజా పోరాటాలను ఉధృతం చేస్తామని కమ్మకోమటి నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి

## - రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో భద్రాచలంలో ర్యాలీ.. మానవహారం..



**భద్రాచలం అక్టోబర్ 28 (జనంసాక్షి)** యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ, విద్య ద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని భద్రాచలం సర్పంచ్ పూనెం కృష్ణదొర పిలుపునిచ్చారు. నషా ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం భద్రాచలంలో మత్తు పదార్థాల వ్యతిరేక ర్యాలీ నిర్వహించారు. స్థానిక రెడ్‌క్రాస్ భవనం నుంచి ప్రారంభమైన ర్యాలీ పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌కు చేరుకుంది. అక్కడ మత్తు పదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా మానవహారం నిర్వహించి, యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా ఉపాధ్యక్షుడు చల్లగుల్ల నాగేశ్వరరావు, రాష్ట్ర సభ్యుడు యోగి సూర్యనారాయణ, కోశాధికారి తోటమల్ల బాలయోగి, కార్యవర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, బీబీజీ తిలక్, సభ్యులు కొప్పుల మురళి, ఎస్‌కే సలీం, మారుతి నర్సింగ్ కళాశాల విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రంకెన్ డ్రైవ్ కేసులో ఒకరికి ఐదు రోజుల జైలు శిక్ష

## - మద్యం సేవించి వాహనాలు నడపవద్దని హెచ్చరిక

## - ట్రాఫిక్ ఎస్ఐ పి. కేశవరావు



**భద్రాచలం అక్టోబర్ 25 (జనంసాక్షి)** మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 11 మందిని భద్రాచలం ట్రాఫిక్ పోలీసులు కోర్టులో హాజరుపరిచారు. సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎం. రాందాస్ విచారణ అనంతరం వారిలో ఒకరికి ఐదు రోజుల జైలు శిక్ష విధించారు. దీంతో సదరు వ్యక్తిని పోలీసులు రిమాండ్‌కు తరలించారు. ఈ సందర్భంగా భద్రాచలం ట్రాఫిక్ ఎస్ఐ పి. కేశవరావు మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. వాహనదారులు మద్యం సేవించి డ్రైవింగ్ చేయవద్దని, ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

# బాధిత కుటుంబానికి శ్రీరామ్ లైఫ్ భీమా ఆర్థిక భరోసా

## నామిని రేఖకు పది లక్షల రూపాయల చెక్కును అందజేసిన డీజీఎం సతీష్




కామేపల్లి, అక్టోబర్ 28 (జనంసాక్షి): కుటుంబ పెద్దను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న బాధిత కుటుంబానికి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఆర్థిక భరోసానిచ్చింది. శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఖమ్మం బ్రాంచ్ ఆపద సమయంలో అండగా నిలిచింది. వివరాలు ఇలా ఉన్నాయి. కామేపల్లి మండలంలోని కొత్త లింగాల గ్రామానికి చెందిన తలారి జయ చందర్ ఫిబ్రవరి 9 తేదీ 2022లో శ్రీరాం లైఫ్ ఇన్సూరెన్స్ ఖమ్మం బ్రాంచ్ లో బీమా పాలసీ తీసుకున్నారు. ఆయన అనారోగ్య కారణాలతో సెప్టెంబర్ 2026 లో మృతి చెందారు.దీంతో నిబంధన మేరకు నామిని అయినా తలారి రేఖకు పది లక్షల రూపాయల బీమా చెక్కును శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వరంగల్ జోనల్ మేనేజర్ గంగుల సతీష్,ఖమ్మం డివిజన్ మేనేజర్ రాజబోయిన భరత్,ఖమ్మం బ్రాంచ్ మేనేజర్ పిన్ని సురేష్ లు బుధవారం అందజేశారు.ఈ సందర్భంగా జరిగిన సభలో డిజిఎం సతీష్ మాట్లాడుతూ ఇంట్లో కుటుంబ పెద్దను కోల్పోయిన సమయంలో లైఫ్ ఇన్సూరెన్స్ ద్వారా లభించే ఆర్థిక సహాయం కుటుంబానికి అండగా నిలుస్తుందని ఆ కుటుంబాన్ని కాపాడుతుందని అన్నారు.ఆపద సమయంలో కుటుంబానికి ఆర్థిక భరోసా ఇస్తుందని తెలిపారు.ప్రతి ఒక్కరు తమ కుటుంబ భవిష్యత్తు,ఆర్థిక భద్రత కోసం తగిన బీమా రక్షణ పొందాలని పిలుపు నిచ్చారు. ఈ కార్య క్రమం లో డెవలప్మెంట్ మేనేజర్లు వెంకటకృష్ణ, చిరంజీవి,రమేష్, తిరుపతి,అజార్ తో పాటు కొత్త లింగాల గ్రామపంచాయతీ సర్పంచ్ ఇట్ట శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఎడ్లపల్లి శేషగిరిరావు,గ్రామ శాఖ అధ్యక్షులు పగిడిపల్లి కోటయ్య,పంతంగి కోటేశ్వరరావు, రాజేష్,శ్రీరామ్ డెవలప్మెంట్ ఆఫీసర్లు దారా బెంజిమన్,భూక్యా నాగేశ్వరరావు,కె భవాని,బాసని నాగేశ్వరరావు సేల్స్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రులంతా ఓటరుగా నమోదు చేసుకోవాలి

## బిఆర్ఎస్ నేత, మట్టిపల్లి వెంకట్ యాదవ్



**తుంగతుర్తి అక్టోబర్ 28 (జనం సాక్షి)** రాబోయే ఉమ్మడి నల్లగొండ, వరంగల్, ఖమ్మం జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు చేసుకోవాలని బిఆర్ఎస్ నేత మట్టిపల్లి వెంకట్ యాదవ్ పిలుపునిచ్చారు. బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అనేది అత్యంత శక్తివంతమైన ఆయుధమని, పట్టభద్రులు తమ ప్రాతినిధ్యాన్ని బలోపేతం చేసుకోవడానికి ఓటరు నమోదు ప్రక్రియలో భాగస్వాములు కావాలని కోరారు. డిగ్రీ లేదా దానికి సమానమైన అర్హత కలిగి ఉండి, ఉత్తీర్ణులై మూడేళ్లు పూర్తయిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకునేందుకు అర్హులని తెలిపారు.?నమోదు చేసుకోవడానికి అవసరమైన ఫారం–18 (ఈసీఐ–18) ను పూర్తి చేసి, సంబంధిత విద్యార్హత సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలతో ఆన్‌లైన్‌లో లేదా నిర్దేశిత కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. యువత, విద్యావంతులు పెద్ద సంఖ్యలో ముందుకు వచ్చి ఓటర్లుగా నమోదు చేసుకుని తమ రాజ్యాంగ హక్కును వినియోగించుకొని మన సమస్యలపై గళం ఎత్తే నాయకున్ని ఎన్నుకోవాలని ఆయన ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# అర్హులందరూ ఎమ్మెల్సీ ఓటుకు దరఖాస్తు చేసుకోవాలి

## చదువుకున్న మేధావులు అలసత్వం వహించవద్దు

## నిడమనూరు మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసిం పిలుపు



**మాడుగులపల్లి అక్టోబర్ 28 ( జనం సాక్షి ):** ఎమ్మెల్సీ ఓటుకు అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ తప్పకుండా తమ ఓటు హక్కు నమోదు చేయించుకుని రాజ్యాంగబద్ధమైన ఓటును వినియోగించు కోవాలని నిడమనూరు మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసిం కోరారు నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండల కేంద్రంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ సమాజం పట్ల పూర్తి అవగాహన కలిగిన చదువుకున్న మేధావులే ఓటు అప్లై చేసుకోవడంలో అలసత్వం ప్రదర్శించడం సరికాదన్నారు అన్నీ తెలిసిన విద్యావంతులే ఇలా నిర్లక్ష్యం చేస్తే ఎలా అని ప్రశ్నించారు.రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ బాధ్యతగా స్వీకరించాలని, ఎమ్మెల్సీ ఓటుకు అర్హులైన వారందరూ తక్షణమే దరఖాస్తు చేసుకుని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

# గంజాయి సేవిస్తున్న ఇద్దరిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

## మేజిస్ట్రేట్ ఆదేశాలతో డీ-అడిక్షన్ సెంటర్‌కు తరలింపు

## మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి: ఎస్సై విజయసింహారెడ్డి

**అన్నపురెడ్డిపల్లి, అక్టోబర్ 28, జనంసాక్షి** అన్నపురెడ్డిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కొండాయిగూడెం గ్రామంలో గంజాయి సేవిస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం చట్టపరమైన ప్రక్రియను పూర్తి చేసి, మేజిస్ట్రేట్ ఆదేశాల మేరకు వారిని డీ–అడిక్షన్ సెంటర్‌కు తరలించినట్లు అన్నపురెడ్డిపల్లి ఎస్సై విజయసింహారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ యువత గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. మత్తు పదార్థాల అక్రమ విక్రయం, సరఫరా, రవాణా, వినియోగానికి పాల్పడితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రజలు పోలీసులకు సహకరించాలని, గంజాయి విక్రయాలు, సరఫరా లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ఎస్సై విజయసింహారెడ్డి కోరారు.



# మానవ హక్కుల కేసుల పరిష్కారంలో నల్గొండ జిల్లా యంత్రాంగం భేష్

## జిల్లా అధికారుల పనితీరుపై రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్‌పర్సన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ ప్రశంసలు

**నల్లగొండ ప్రతినిధి,అక్టోబర్ 28, (జనం సాక్షి):**
మానవ హక్కుల కేసుల పరిష్కారంలో నల్గొండ జిల్లా అధికార యంత్రాంగం పనితీరు అభినందనీయమని రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్‌పర్సన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ ప్రశంసించారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ ఏడాది నల్గొండ జిల్లా నుంచి మానవ హక్కుల కమిషన్‌కు అందిన ఫిర్యాదుల సంఖ్య గణనీయంగా తగ్గిందని వెల్లడించారు. అధికార యంత్రాంగం బాధ్యతాయుతంగా స్పందించడం, ఫిర్యాదులపై సత్వర చర్యలు తీసుకోవడం వల్లే కేసుల సంఖ్య తగ్గిందని పేర్కొన్నారు. బుధవారం నల్గొండ జిల్లా కేంద్రాన్ని సందర్శించిన ఆయన ఆర్అండ్‌బీ అతిథి గృహంలో ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని సందర్శించి అత్యవసర విభాగం, ఐసీయూ, యూడీఐడీ కేంద్రాల్లో అందుతున్న సేవలను పరిశీలించారు. రోగులకు కల్పిస్తున్న వైద్య సదుపాయాలు, ఆసుపత్రి నిర్వహణపై వివరాలు తెలుసుకున్నారు.

**ఈ ఏడాది ఇప్పటివరకు ఐదు కేసులే:**
ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి వద్ద మీడియా ప్రతినిధులతో మాట్లాడిన చైర్‌పర్సన్ షమీమ్ అక్తర్.. నల్గొండ జిల్లాలో అధికారులు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తున్నారని తెలిపారు. ఈ ఏడాది ఇప్పటివరకు జిల్లా నుంచి కేవలం ఐదు కేసులు మాత్రమే మానవ హక్కుల కమిషన్‌కు వచ్చాయని చెప్పారు. ఆ ఫిర్యాదులపైనా అధికారులు వెంటనే స్పందించి అవసరమైన రికార్డులను కమిషన్‌కు సమర్పించారని వెల్లడించారు. గత ఏడాది నల్గొండ జిల్లా నుంచి సుమారు 45 నుంచి 50 కేసులు నమోదయ్యాయని, వాటిలో ఒక్క కేసు మినహా మిగిలిన అన్ని కేసులపై జిల్లా అధికార యంత్రాంగం స్పందించి పరిష్కారానికి చర్యలు తీసుకుందని వివరించారు. ఈ ఏడాది ఫిర్యాదులు తగ్గడం జిల్లా అధికారుల కృషికి నిదర్శనమని పేర్కొన్నారు.

**15 వేలకుపైగా కేసుల పరిష్కారం:**
రాష్ట్రవ్యాప్తంగా మానవ హక్కుల కమిషన్‌లో గతంలో సుమారు 17 వేల కేసులు పెండింగ్‌లో ఉండేవని, వాటిలో 15 వేలకుపైగా కేసులను పరిష్కరించినట్లు చైర్‌పర్సన్ తెలిపారు. ప్రస్తుతం ప్రతిరోజూ సుమారు 40 నుంచి 50 ఫిర్యాదులు కమిషన్‌కు అందుతున్నాయని చెప్పారు. విద్య, వైద్యం, భూముల వివాదాలు, సీనియర్ సిటిజన్ల సమస్యలు, పోలీస్, రెవెన్యూ శాఖలకు సంబంధించిన అంశాలపై ఎక్కువగా ఫిర్యాదులు వస్తున్నాయని వివరించారు. ఫిర్యాదులు అందిన వెంటనే సంబంధిత అధికారులను కమిషన్‌కు పిలిపించి, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

**ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవల పరిశీలన:**
నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని సందర్శించిన సందర్భంగా అక్కడ అందుతున్న వైద్య సేవలు, అత్యవసర చికిత్సా విభాగం, ఐసీయూ, యూడీఐడీ కేంద్రాల పనితీరును చైర్‌పర్సన్ పరిశీలించారు. ఆసుపత్రికి ప్రతిరోజూ సుమారు 1,200 మంది ఔట్‌పేషెంట్లు వస్తుండగా, 700 మంది ఇన్‌పేషెంట్లకు చికిత్స అందించే సామర్థ్యం ఉందని తెలిపారు. ప్రతి నెల సుమారు 800 ప్రసవాలు జరుగుతున్నట్లు వివరించారు. వీటిలో 60 శాతం సాధారణ ప్రసవాలు కాగా, 40 శాతం సిజేరియన్ ఆపరేషన్లు జరుగుతున్నాయని పేర్కొన్నారు. సాధ్యమైనంతవరకు సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, వైద్యపరంగా అత్యవసరమైన సందర్భాల్లో మాత్రమే సిజేరియన్ ఆపరేషన్లు చేయాలని వైద్యులకు సూచించారు. సాధారణ ప్రసవాలపై ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు.

**విద్య, వైద్యం అందరికీ అందాలి:**
ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్యులు, అవసరమైన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని చైర్‌పర్సన్ పేర్కొన్నారు. ప్రజలకు నాణ్యమైన విద్య, వైద్య సేవలు అందించడం సమాజానికి చేసే గొప్ప సేవ అని అన్నారు. విద్య, ఆరోగ్యం ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ ఆర్డీవో వై. అశోక్‌రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాహుల్, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ నాగేష్, ఆసుపత్రివైద్యులు, అధికారులు పాల్గొన్నారు.



# బాలల సైబర్ భద్రతపై న్యాయ అవగాహన సదస్సు

**రామన్నపేట, అక్టోబర్ 28 (జనంసాక్షి):**
జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, మండల న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు సురక్షిత్ బచ్‌పన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా "సురక్షిత్ క్లిక్ ? సురక్షిత్ బచ్‌పన్" అనే అంశంపై రామన్నపేటలోని డాన్ బాస్కో హై హైస్కూల్‌లో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట అదనపు జూనియర్ సివిల్ జడ్జి-కమ్-జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వి. రత్న కుమారి పాల్గొని సుమారు 400 మంది విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఇంటర్నెట్ వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సైబర్ భద్రత, సోషల్ మీడియా ద్వారా ఎదురయ్యే ప్రమాదాలు, సైబర్ వేధింపులు, ఆన్‌లైన్ మోసాలు, వ్యక్తిగత సమాచార పరిరక్షణ, బాలల హక్కులు తదితర అంశాలను వివరించారు. అపరిచిత వ్యక్తులతో ఆన్‌లైన్‌లో సంభాషించకూడదని, వ్యక్తిగత వివరాలు, ఫొటోలు, పాస్‌వర్డ్‌లు ఇతరులతో పంచుకోకూడదని సూచించారు. అలాగే ఆన్‌లైన్‌లో అనుచిత సందేశాలు, బెదిరింపులు లేదా వేధింపులు ఎదురైనప్పుడు భయపడకుండా తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు తెలియజేయాలని, అవసరమైనప్పుడు పోలీసులను లేదా సంబంధిత అధికారులను సంప్రదించి న్యాయ సహాయం పొందాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్యానెల్ అడ్వకేట్ కూనూరు శ్రీనివాస్, పారా లీగల్ వాలంటీర్ కె. యాదయ్య, అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్ సభ్యుడు కె. శ్రీశైలం, పాఠశాల ప్రిన్సిపాల్ చిట్టిబాబు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా పెద్దిరెడ్డి గణేష్ జన్మదిన వేడుకలు

**సూర్యాపేట (జనంసాక్షి):**
ఆర్థిక రంగ నిపుణులు, బహుముఖ ప్రజ్ఞాశాలి,కవి, రచయిత, సుధా బ్యాంక్ ఎండీ పెద్దిరెడ్డి గణేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.పలువురు ప్రముఖులు, నాయకులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు.సుధా బ్యాంక్ ఆడిటోరియంలో బ్యాంకు చైర్మన్ మీలా మహదేవ్ అధ్యక్షతన జరిగిన జన్మదిన వేడుకలలో పాల్గొన్న ప్రముఖులు మాట్లాడుతూ బ్యాంకింగ్ రంగంతో పాటు సామాజిక,సాంస్కృతిక రంగాలలో పెద్దిరెడ్డి గణేష్ అందిస్తున్న సేవలను కొనియాడారు.అసాధారణ స్థాయిలో వివిధ రంగాలలో రాణిస్తూ బహుముఖ ప్రజ్ఞాశాలిగా గుర్తింపు పొందిన పెద్దిరెడ్డి గణేష్ జీవితం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.తన రచనల ద్వారా ప్రత్యేక గుర్తింపును పొందారని అన్నారు.సామాన్య మధ్య తరగతి కుటుంబంలో జన్మించిన ఆయన తాను అనుకున్న ఉన్నత ఆశయాలను సాధించి మార్గదర్శకులుగా నిలిచారని అన్నారు.బ్యాంకింగ్ రంగంతోపాటు
మనం వికాస వేదిక, జిల్లా రచయితల సంఘం అధ్యక్షులుగా సామాజిక సాంస్కృతిక కళ రంగాలకు మరిన్ని సేవలను అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పెద్దిరెడ్డి రాజా, గుడిపూడి వెంకటేశ్వర రావు, తోట శ్యామ్ ప్రసాద్,గాలి శ్రీనివాస్, మెడిగ ఈశ్వర్ కుమార్,డాక్టర్ విజయలక్ష్మి, పొనుగోటి నిర్మల,యమా ప్రభాకర్,జీవి,పోతుగంటి వీరచారి,డీవిప్ని శర్మ, అప్పం శ్రీనివాస రావు,శ్రవణ్ కుమార్, గెల్లి అంజన్ ప్రసాద్, చిట్టిపాక వీరయ్య, రవీందర్ రెడ్డి,సైదులు తదితరులు పాల్గొన్నారు.





# పేద ఆర్యవైశ్యులకు బాసటగా శ్రీవాసవి రక్షణ కవచం

**సూర్యాపేట (జనంసాక్షి):**
పేద ఆర్యవైశ్యులకు బాసటగా శ్రీవాసవి రక్షణ కవచం నిలుస్తుందని శ్రీవాసవి రక్షణ కవచం గౌరవ సలహాదారులు తప్పీ గాంధీ, కలకోట లక్ష్మయ్య, చల్లా సత్యనారాయణ అన్నారు.బుధవారం జిల్లా కేంద్రంలోని శ్రీవాసవి సేవాసమితి కార్యాలయంలో సూర్యాపేటకు చెందిన పేద ఆర్యవైశ్యులు బెలిదే చంద్రశేఖర్ , పద్మ దంపతులకు పదివేల రూపాయల విలువగల సైకిల్, బీరువాను శ్రీవాసవి రక్షణ కవచం వ్యవస్థాపకులు బచ్చు పురుషోత్తంతో కలిసి అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్యాపేటలో శ్రీవాసవి రక్షణ కవచం స్థాపించి ఆర్యవైశ్యుల నుండి ప్రతినెలా వంద రూపాయలు సేకరించి ఒక పేద ఆర్యవైశ్యుకు పదివేల రూపాయలు సహకారం అందిస్తున్నట్లు తెలిపారు.గత నెల సూర్యాపేటకు చెందిన నీల్ల రాజ్యలక్ష్మి ఆపరేషన్ నిమిత్తం పదివేల రూపాయలు ఇవ్వడం జరిగిందని, రెండవ నెలగా మంచినీరు సప్లై చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న చంద్రశేఖర్ కు అందజేసినట్లు తెలిపారు.పేద ఆర్యవైశ్యుల కొరకు ఏర్పాటు చేసిన శ్రీవాసవి రక్షణ కవచంకు ప్రతి ఒక్క ఆర్యవైశ్యుడు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సభ్యులు దేవరశెట్టి సత్యనారాయణ, వీరవెల్లి భాస్కర్, దేవరశెట్టి నాగరాజు, బచ్చు శ్రీనివాస్ ,సోమ ప్రవీణ్ కుమార్, ఉప్పలంచు కృష్ణ,బ్రాహ్మణపల్లి సంతోష్ కుమార్, జర్నలిస్ట్ కృష్ణ, చిత్తలూరు శ్రీధర్, సోమ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి బీర్ల ఫౌండేషన్ అండ

## కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ నాయకుల పరామర్శ



**ఆత్మకూరు(ఎం) అక్టోబర్ (28)జనంసాక్షి**
మండల కేంద్రానికి చెందిన బంద సోమయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం తెలంగాణ ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సతీమణి, బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత సహకారంతో మృతుని కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. బాధిత కుటుంబానికి అండగా నిలిచిన బీర్ల ఫౌండేషన్‌కు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ యాస లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జన్నాయికోడె నగేష్, మత్స్య పారిశ్రామిక సంఘం మండల అధ్యక్షుడు ఎద్దు వెంకన్న, బీసీ సెల్ మండల అధ్యక్షుడు చెరుకు శ్రీనివాస్ గౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్ పోతగాని మల్లేష్, పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోరే మల్లేష్, బీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు ఉగ్గె నరేష్, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎలగందుల శ్రీనివాస్, వార్డు సభ్యులు కొంగరి పుష్పలత పరశురాములు, బూడిద శేఖర్, ఆలయ డైరెక్టర్ తవిటి వెంకన్న, సోషల్ మీడియా మండల కన్వీనర్ ఎలగందుల మహేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిత్తర్ల అనిల్, ఎన్ఎస్‌యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తొండల అనిల్, మండల అధ్యక్షుడు యాస సుభాష్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు యాస మురళి, ఎన్ఎస్‌యూఐ పట్టణ అధ్యక్షుడు పైళ్ల మహేష్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ రాచమల్ల ప్రసాద్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గిరిజనులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**సూర్యాపేట (జనంసాక్షి):**
కాంగ్రెస్ ప్రభుత్వం చేవెళ్ల డిక్లరేషన్ లో గిరిజనులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సేవాలాల్ సేన సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు ధరావత్ రవీందర్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం జిల్లా కేంద్రంలో ఆ సంఘం చేపట్టిన గిరిజన గళం తండాలో నిద్ర కరపత్రాలను రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధరావత్ రాజేష్ నాయక్ ఆధ్వర్యంలో సంఘ నాయకులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర క్యాబినెట్ లో లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు డీమ్డ్ వంటి యూనివర్సిటీలలో రిజర్వేషన్లను కల్పించాలన్నారు.అన్ని రంగాల్లో గిరిజనులకు కేటాయించిన హక్కులను సాధించడమే కోసమే ఈ యాత్ర చేపట్టినట్లు తెలిపారు.మైదాన ప్రాంత గిరిజనులకు రాజకీయ అవకాశం కల్పించాలన్నారు.లంబాడీలు మాట్లాడే గోర్ బోలి భాషను 8వ షెడ్యూల్ లో చేర్చి చట్టబద్ధత కల్పించాలని పేర్కొన్నారు.సేవాలాల్ మహారాజ్ మందిరాన్ని ఏర్పాటుతోపాటు ట్రైబల్ మ్యూజియంను ఏర్పాటు చేయాలన్నారు.గిరిజన సాధు సంతువులకు ధూపదీప నైవేద్యంతో పాటు గౌరవ వేతనాన్ని ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా నాగు నాయక్, కౌన్సిలర్ జ్యోతి లింగా నాయక్, సోషల్ మీడియా రాష్ట్ర అధ్యక్షుడు తరుణ్ నాయక్, జిల్లా నాయకులు రాజశేఖర్ నాయక్, హరీష్ నాయక్, వెంకన్న నాయక్, మనోజ్ నాయక్, సేవ్యా నాయక్,రాజా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యా ప్రమాణాల మెరుగుదలకు ప్రత్యేక చర్యలు

## కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



**సూర్యాపేట(జనంసాక్షి):** జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలు, గురుకులాలు, ఇతర రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడంతో పాటు, వారి ఆరోగ్యం, విద్యా ప్రమాణాలు, భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థుల సంక్షేమానికి సంబంధించిన ప్రతి అంశాన్ని అధికారులు బాధ్యతాయుతంగా పర్యవేక్షించాలని, సమస్యలను గుర్తించి సకాలంలో పరిష్కరించాలని సూచించారు. వసతి గృహాలు, రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది హాజరును ప్రతిరోజూ పర్యవేక్షించాలని సూచించారు. హాజరు వివరాలను సంస్థల వారీగా సేకరించి, ప్రతి రోజు మధ్యాహ్నం 12 గంటలలోపు కలెక్టరేట్‌లోని పర్ఫార్మెన్స్ మానిటరింగ్ సిస్టమ్ బృందానికి నివేదించాలని ఆదేశించారు. హాజరు నమోదు వ్యవస్థలో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించి, అన్ని సంబంధిత సంస్థల్లో సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని పరిశుభ్రమైన వాతావరణంలో అందించాలని సూచించారు. వంటశాలల నిర్వహణ, ఆహార పదార్థాల నిల్వలు, మెనూ అమలు, అవసరమైన రిజిస్టర్లను అధికారులు క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని తెలిపారు. పాలు, పెరుగు తదితర పదార్థాల సరఫరాలో ప్రభుత్వ మార్గదర్శకాలు, నిర్దేశిత కొనుగోలు విధానాలను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. డైట్ బిల్లుల చెల్లింపులో ఉన్న పెండింగ్ సమస్యలను గుర్తించి, సంబంధిత వివరాలతో నివేదించాలని సూచించారు. పారిశుద్ధ్యం, భవనాల మరమ్మతులకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. విద్యార్థులకు ప్రశాంతమైన అధ్యయన వాతావరణం కల్పించేందుకు ప్రతి వసతి గృహం, రెసిడెన్షియల్ పాఠశాలలో రీడింగ్ రూమ్ లేదా రీడింగ్ కార్నర్ ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని సూచించారు. వసతి గృహాలు, గురుకులాల్లోని ప్రతి విద్యార్థికి ప్రత్యేక ఆరోగ్య ప్రొఫైల్ నిర్వహించాలని ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో సమన్వయం చేసుకుని ఆరోగ్య వివరాల నమోదు నమూనాను రూపొందించాలని, వైద్య పరీక్షలు, అవసరమైన చికిత్సలు, తదుపరి పర్యవేక్షణ వివరాలను నమోదు చేయాలని సూచించారు. ముఖ్యంగా కౌమార దశలోని బాలికల్లో రక్తహీనత వంటి ఆరోగ్య సమస్యలను గుర్తించి, అవసరమైన వైద్య సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థుల హాజరు, ఉదయం సాయంత్రం అధ్యయన సమయాలు, పరీక్షల ఫలితాలు, విద్యా ప్రగతిని విద్యార్థుల వారీగా నమోదు చేసి నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. ఫార్మేటివ్ అసెస్‌మెంట్, సమ్మేటివ్ అసెస్‌మెంట్, బేస్‌లైన్ పరీక్షల ఫలితాలను సమీకరించి, వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక బోధన, పునశ్చరణ తరగతులు, పరీక్షల నిర్వహణ వంటి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పదో తరగతి, అవసరమైన చోట ఇంటర్మీడియట్ విద్యార్థుల కోసం ప్రత్యేక విద్యా కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని తెలిపారు. విద్యా ప్రమాణాల మెరుగుదలకు సంబంధించి అవసరమైన మార్గదర్శకాలు జారీ చేసి, వాటి అమలును అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. విద్యార్థులకు అందాల్సిన సదుపాయాలు, బకాయిలపై సమీక్షించారు. వసతి గృహాలు, గురుకులాలు, రెసిడెన్షియల్ విద్యాసంస్థల పనితీరుపై నవంబర్ 5న సమగ్ర క్షేత్రస్థాయి సమీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమీక్షలో విద్యార్థుల హాజరు, మౌలిక వసతులు, ఆహార సరఫరా, ఆరోగ్య వివరాలు, విద్యా ఫలితాలు, విద్యార్థులకు అందుతున్న సదుపాయాలు, పెండింగ్ సమస్యలను సంస్థల వారీగా పరిశీలించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఈవో శ్రీనివాసరావు, బీసీ వెల్ఫేర్ అధికారి విశాల్, డిఎస్సిడిఓ లత, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు రవితేజ, అనూష, ఆర్సిఓలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రధాన రహదారులు కూడలిలలో

# సభలు సమావేశాలు నిషేధించాలి

### అంబేద్కర్ చౌరస్తాలో తీన్మార్ మల్లన్న సమావేశంతో భారీ ట్రాఫిక్ జామ్

### ప్రజలకు వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు

**కొండమల్లేపల్లి, అక్టోబర్ 28 (జనంసాక్షి):** బీసీ రాజ్యాధికారమే లక్ష్యంగా తీన్మార్ మల్లన్న చేపట్టిన బీసీ రాజ్యాధికార యాత్ర బుధవారం కొండమల్లేపల్లి పట్టణం అంబేద్కర్ చౌరస్తాలో కార్నర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన రహదారులలో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో తీన్మార్ మల్లన్న కార్నర్ మీటిం గ్ ప్రసంగం ముగిసేలోపు సుమారు కిలో మీటర్ మేరకు ట్రాఫిక్ జామ్ అయింది. దీంతో సాధారణ ప్రజలు వ్యాపా రస్తులు వాహనదారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రహదారుల వెంట రాజకీయ పార్టీల సమావేశాలు ఏర్పాటు చేయడం వాహనదారులకు ఇబ్బందులు కలిగించడం తో పాటు అంబులెన్స్ వాహనాలు కూడా ట్రాఫిక్ లో ఇరుక్కున్నాయి. దీంతో పోలీసులు తీవ్రంగా శ్రమించి అంబులెన్స్ లను పంపించారు. ఇకముందు ఏ రాజకీయ పార్టీల సభలు సమావేశాలు అయిన వాహనదారులకు ప్రజలకు వ్యాపారస్తులకు ఇబ్బందులు తలెత్తకుండా రహదారులు చౌరస్తాలలో మీటింగులు పూర్తిగా నిషేధించాలన్నారు. ఎస్ఐ అజ్మీరా రమేష్ సమన్వయ స్ఫూర్తితో భారీ ట్రాఫిక్ జామ్ ను గమనించి తీన్మార్ మల్లన్న కార్నర్ మీటింగ్ త్వరగా ముగించాలని బీసీ రాజ్యాధికార యాత్ర ముఖ్యులకు సూచించారు. దీంతో ట్రాఫిక్ జామ్ ను గమనించిన తీన్మార్ మల్లన్న వెంటనే కార్నర్ మీటింగ్ ముగించి వెళ్ళిపోయారు.

### ప్రజల మన్ననలు పొందేలా విధులు నిర్వర్తించాలి:సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నరసింహ



**సూర్యాపేట (జనంసాక్షి):** ఆర్మడ్ రిజర్వ్ నందు కానిస్టేబుల్స్ గా పని చేస్తున్న రాంబాబు, రామారావు, అశోక్, బషీర్ నలుగురు ఏఆర్ హెడ్ కానిస్టేబుల్స్ గా పదోన్నతి పొందారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పి నరసింహ ప్రమోషన్ పొందిన హెడ్ కానిస్టేబుల్ లకు ప్రమోషన్ ఉత్తర్వులు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఉద్యోగోన్నతితో పాటుగా బాధ్యతలు పెరుగుతాయని అన్నారు. బాధ్యతలకు అనుగుణంగా విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండి ప్రజలకు ఉత్తమ సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలని, పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణతో మెలగాలని, తోటి సిబ్బందిని గౌరవించాలని సమన్వయంతో ముందుకెళ్లాలని సూచించారు. ఆరోగ్యం, కుటుంబం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, ఆర్మడ్ డీఎస్పీ నరసింహచారి, ఆర్ఐ ప్రవీణ్ కుమార్, పోలీస్ సంఘం అధ్యక్షులు రమేష్, కార్యదర్శి కిరణ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## విబి-జి రామ్ జి పనులపై డీఆర్డీఓ ఆకస్మిక తనిఖీ

**ఉపాధిహామీ పనులను పరిశీలిస్తున్న డి ఆర్ డి ఓ పి డి సన్యాసయ్య.**

పెన్ పహాడ్, అక్టోబర్ 28 (జనం సాక్షి) : మండల పరిధిలోని సింగరెడ్డిపాలెం గ్రామంలో కొనసాగుతున్న విబి-జి రామ్ జి (వికసిత్ భారత్ - జి రామ్ జి) పనులను జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామంలో చేపట్టిన మట్టి పనులు, చెరువు పంట కుంట పనులు, అవెన్యూ ప్లాంటేషన్, కూలీల మస్టర్లు, జాబ్ కార్డులు, వారికి అందుతున్న వేతనాలు, పనుల కొలతల పుస్తకాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ , ఉపాధి హామీ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, ప్రతి నిరుపేద కూలీకి 100 రోజుల పని దినాలు కల్పించేలా ప్రణాళికలు రూపొందించాలన్నారు. రికార్డుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించవద్దని, ఫీల్డ్ అసిస్టెంట్లు ప్రతిరోజూ ఫీల్డ్ లో ఉండాలని ఆదేశించారు. గ్రామంలోని ఉపాధి కూలీలతో ముఖాముఖి మాట్లాడి పనులు, కూలీ డబ్బులు సకాలంలో వస్తున్నాయా? లేదా? అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో రవి, పంచాయతీ టెక్నికల్ అసిస్టెంట్ డి ఏక స్వామి, ఈ సి మహేష్, పంచాయతీ సెక్రెటరీ షేక్ అఖిల్, ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు...

## నిరుద్యోగంపై తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలి: ఎమ్మెల్సీ అభ్యర్థి డా. చిలకల శ్రీనివాస్ యాదవ్

**డిగ్రీలు చేతిలో ఉన్నా ఉద్యోగాలేవి?**

**ఉమ్మడి మూడు జిల్లాల్లో 5 లక్షలకు పైగా నిరుద్యోగులు ఉన్నట్లు అంచనా**

**హామీల అమలుపై ప్రభుత్వం స్పష్టమైన లెక్కలు చెప్పాలి**



**చౌటుప్పల్, అక్టోబర్ 28 (జనంసాక్షి):** ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల్లో పట్టభద్రుల నిరుద్యోగ సమస్యపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి, బీసీ వై పార్టీ రాష్ట్ర పీఏసీ సభ్యులు డా. చిలకల శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు. చౌటుప్పల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి, లక్షలాది రూపాయలు ఖర్చు చేసి చదివిస్తే.. డిగ్రీలు, పీజీలు పూర్తి చేసిన యువతకు ఉద్యోగాలు లభించకపోవడం ఆందోళనకరమని పేర్కొన్నారు. పట్టాలు చేతిలో ఉన్నా ఉపాధి లేకపోతే ఉన్నత విద్య లక్ష్యం ఏంటని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రాథమిక అంచనాల ప్రకారం ఉమ్మడి మూడు జిల్లాల్లో సుమారు 6.90 లక్షల మంది పట్టభద్రులు ఉండగా, అందులో దాదాపు 5.05 లక్షల మంది నిరుద్యోగ సమస్యతో కొట్టుమిట్టాడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి జిల్లాల వారీగా వాస్తవ గణాంకాలను ప్రజల ముందుంచాలన్నారు. 2023, 2024, 2025 సంవత్సరాల్లో ప్రతి జిల్లాలో ఎంతమంది డిగ్రీ పూర్తి చేశారు? ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఎంతమందికి ఉద్యోగాలు కల్పించారు? ఇంకా ఎన్ని ప్రభుత్వ పోస్టులు ఖాళీగా ఉన్నాయి? అనే వివరాలను వెల్లడించాలని డిమాండ్ చేశారు.

**ఎన్నికల హామీలు ఏమాయ్యాయి?**

ఎన్నికల మేనిఫెస్టోలో యువతకు ఇచ్చిన హామీలపై ప్రభుత్వం స్పష్టమైన లెక్కలు చెప్పాలని చిలకల శ్రీనివాస్ యాదవ్ కోరారు. మొదటి ఏడాదిలోనే 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి వంటి హామీల ప్రస్తుత పరిస్థితి ఏంటో చెప్పాలన్నారు. గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3, గ్రూప్-4 నియామక ప్రక్రియను కాలపరిమితితో, పారదర్శకంగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఏళ్ల తరబడి పరీక్షల ఫలితాల కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థుల సమస్యలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.

**వలసలు అరికట్టాలి.. స్వయం ఉపాధిని ప్రోత్సహించాలి:**

చదువుకున్న యువత ఉద్యోగాల కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడిందని, స్థానిక పరిశ్రమలు, ప్రైవేటు కంపెనీల్లో స్థానిక యువతకే 80 శాతం ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి జిల్లాలో ఉద్యోగ మేళాలు నిర్వహించడంతో పాటు, నైపుణ్య శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. చిన్న పరిశ్రమలు, స్టార్టప్‌లు పెట్టుకునే యువతకు బ్యాంక్ రుణాలు, ఆర్థిక సహాయం అందించి ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలు చూపాలని కోరారు. పట్టభద్రులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం ఆగదని, నిరుద్యోగ యువతకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉందని డా. చిలకల శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ప్రతినిధులు, యువకులు, పట్టభద్రులు పాల్గొన్నారు.